జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 7 సంచిక 260 | హైదరాబాద్, నవంబరు 30 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## రైతన్నను రాజు చేయడమే ..

# ఆల్ తెలుగు ప్రజా పార్టీ లక్ష్యం

### వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్య రావు







విజయవాడ నవంబర్ 29, ప్రజాపాలన బ్యూరో: వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి రైతును రాజు చేయడం కోసం ఆల్ తెలుగు ప్రజా పార్టీ కృషి చేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కటికల శివ భాగ్య రావు అన్నారు. బుధవారం ఆయన ప్రజాపాలనతో మాట్లాడుతూ . తమ పార్టీ అధికారంలోకి వస్తే, రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. చిన్న, సన్న కారు రైతులను గుర్తించి వ్యవసాయానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. అదేవిధంగా భూసార పరీక్షలు చేయించి భూమి సాంద్రతకు అనుకూలమైన పంటలు పండించుకొని రైతులు ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రణాళిక చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడం కోసం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఉచితముగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో భూమిలేని వ్యవసాయ కూలీలు ఉండకూడదని భావించి మూడెకరాల భూమి ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతుల పండించిన ధాన్యాన్ని మార్కెటింగ్ చేయడం కోసం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వారి ఉత్పత్తులు విక్రయించుకోవడం కోసం మార్కెటింగ్ ను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రం సస్యశ్యామలం కోసం, రైతుల కుటుంబాల్లో ఆర్థిక స్వేచ్ఛ కోసం, రైతుల శ్రమకు తగిన ఫలితాన్ని ఇవ్వడం కోసం ఆల్ తెలుగు ప్రజా పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు.


# పౌరసత్వ సవరణ చట్టాన్ని ఎవరూ ఆపలేరు..

**అమలు చేసి తీరుతామని స్పష్టం చేసిన అమిత్ షా**



ఢిల్లీ: పౌరసత్వ (సవరణ) చట్టాన్ని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వాన్ని ఎవరూ అడ్డుకోలేరని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బుధవారం అన్నారు. ఇక్కడ జరిగిన ఒక మెగా బహిరంగ ర్యాలీలో అమిత్ షా ప్రసంగిస్తూ..మమతా బెనర్జీ నేతృత్వంలోని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం "బుజ్జగింపు రాజకీయాలకు" పాల్పడుతోందని ఆరోపిస్తూ, వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలను ఓటు వేయాలని కోరారు. అమిత్ షా తన ప్రసంగంలో CAA అనేది "దేశం యొక్క చట్టం", నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దానిని ఎలాగైనా అమలు చేయబోతోందని అన్నారు. పౌరసత్వ (సవరణ) చట్టం దేశంలోని చట్టమని, దానిని ఎవరూ ఆపలేరని, దానిని అమలు చేస్తామని అమిత్ షా అన్నారు.(ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ మరియు యూట్యూబ్‌తో సహా సోషల్ మీడియా ప్రపంచం నుండి సరికొత్త బ్రేకింగ్ న్యూస్, వైరల్ వార్తలకు సంబంధించిన సమాచారం సోషల్ మీడియా మీకు అందిస్తోంది. పై పోస్ట్ యూజర్ యొక్క సోషల్ మీడియా ఖాతా నుండి నేరుగా పొందుపరచడం జరిగింది. లేటెస్ట్‌లీ సిబ్బంది ఈ కంటెంట్ బాడీని సవరించలేదు లేదా సవరించకపోవచ్చు. సోషల్ మీడియా పోస్ట్‌లో కనిపించే అభిప్రాయాలు మరియు వాస్తవాలు లేటెస్ట్‌లీ అభిప్రాయాలను ప్రతిబింబించవు, అలాగే లేటెస్ట్‌లీ దీనికి ఎటువంటి బాధ్యత వహించదు.)

## బిఆర్ఎస్ దీక్షా దివస్ నిర్వహణపై కాంగ్రెస్ అభ్యంతరం.. ఈసీకి లేఖ



హైదరాబాద్: తెలంగాణ ఉద్యమ చరిత్రను మలుపుతిప్పిన రోజు నవంబర్ 29. కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అన్న నినాదంతో గులాబీ బాస్ కేసీఆర్ ఆమరణ నిరహార దీక్షను చేపట్టిన రోజు. దీంతో ఈరోజు బీఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ భవన్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే దీక్షా దివస్ నిర్వహణపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సైలెన్స్ పీరియడ్ అమల్లో ఉండగా దీక్షా దివస్‌కు పిలుపునిచ్చి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిబంధనలు ఉల్లంఘించారని కాంగ్రెస్ పేర్కొంది. ఈ మేరకు చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వికాస్‌రాజ్‌కు కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నిరంజన్ లేఖ రాశారు. ఇక ఓ మీడియా ఛానల్‌లో 2009లో కేసీఆర్ దీక్షకు సంబంధించిన దృశ్యాలు చూపించారని లేఖలో తెలిపారు. పార్టీ ఆఫీసులో బీఆర్ఎస్ రక్తదాన శిబిరాన్ని నిర్వహించిందని లేఖలో పేర్కొంది కాంగ్రెస్. కేటీఆర్ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపించింది. వెంటనే దీనిపై సరైన చర్యలు తీసుకోవాలని ఈసీని లేఖలో కోరింది కాంగ్రెస్. ఇది నా బ్యాడ్జ్.. ఇది నా గౌరవం తెలంగాణ పోరాటంలో తన పాత్ర అది అని గుర్తు చేసుకున్నారు మంత్రి కేటీఆర్. పోలీసులు తనని తీసుకెళ్తున్న ఫొటోను, పోలీస్ వాహనంలోనుంచి తాను బయటకు చూస్తున్న ఫొటోని కూడా ట్వీట్ కు జత చేశారు. ఈసీ ఆంక్షలు విధించినా కూడా ఈరోజు దీక్షా దివస్ ని నిర్వహించి కోట్లాదిమంది ప్రజల ఆత్మగౌరవ నినాదాన్ని వినిపించారు బీఆర్ఎస్ నేతలు. మంత్రి కేటీఆర్ తెలంగాణ భవన్ లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. విదేశాలలో దీక్షా దివస్ నిర్వహించిన ప్రతి ఒక్కరినీ ఆయన సోషల్ మీడియా వేదికగా అభినందించారు. ఆయా దేశాల్లో దీక్షా దివస్ ఫొటోలను రీట్వీట్ చేస్తూ అభినందనలు తెలియజేశారు. 2009 నవంబర్ 29న జరిగిన ఘటనల సమాహారాన్ని కూడా ఆయన తన ట్వీట్ లో గుర్తు చేశారు. ఆరోజు తన అరెస్ట్ ని గుర్తు చేస్తూ అప్పటి పోలీసులు ఇచ్చిన బ్యాడ్జ్ ని కూడా ట్వీట్ చేశారు కేటీఆర్.


# ప్రజా తీర్పునకు సిద్ధమైన పోల్ తెలంగాణ..

## ఓటింగ్ శాతంలో సరికొత్త రికార్డు సృష్టిస్తారా?




హైదరాబాద్: ప్రత్యేక రాష్ట్రం సాకారం అయిన తర్వాత ముచ్చటగా జరుగుతున్న మూడో ఎన్నిక. రాజకీయ చైతన్యం ఎక్కువగానే ఉన్న తెలంగాణలో 2014లో 69.5శాతం పోలింగ్ నమోదుకాగా.. 2018లో 73.2శాతం రికార్డు అయింది. ఈ సారి అంతకంటే ఎక్కువ నమోదు లక్ష్యంగా ఎన్నికల సంఘం సమాయత్తం అవుతోంది. రాష్ట్రంలో 3కోట్ల 26లక్షల మంది ఓటర్లున్నారు. ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధికారి వెళ్లి మరీ స్లిప్పులు కూడా పంపిణీ చేశారు. ప్రజాసంఘాలు, మీడియా రూపంలో విస్తృతంగా ప్రచారం చేస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. తక్కువ ఓటుశాతం నమోదవుతున్న అర్బన్ ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. తెలంగాణలో తొలిసారిగా వోట్ ఫ్రం హెూమ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. దివ్యాంగులు, వృద్ధులకు ఇంటినుంచే ఓటు వేసే అవకాశం కల్పించారు. అటు పోస్టల్ బ్యాలెట్ కూడా ముందే ముగించారు. ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులతో పాటు, కేంద్రబలగాలను మోహరించారు. 35 వేల 655 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు. తెలంగాణలో పోలింగ్ ఏర్పాట్లు జరుగుతున్న సమయంలో ఏపీలో సరికొత్త ఆరోపణలు సంచలనంగా మారాయి. రెండు తెలుగురాష్ట్రాల్లో డూప్లికేట్ ఓట్లు లక్షల్లో ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు ఏపీలోని ప్రభుత్వంలోని పెద్దలు. తెలంగాణలో ఓటు వేసి మళ్లీ ఏపీలో కూడా ఓటేయడానికి కుట్ర జరుగుతుందని ఈసీకి ఫిర్యాదు చేశారు. మొత్తానికి తెలంగాణ ఎన్నికల్లో కీలకఘట్టానికి రంగం సిద్ధమైంది. మరికొద్ది గంటల్లోనే ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారు. మరి ఎన్నికల సంఘం కోరుకుంటున్నట్టుగా ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకుని భారీగా ఓటింగ్‌లో పాల్గొని ప్రజాస్వామ్య ప్రక్రియలోభాగస్వామ్యమలవుతారా? చూద్దాం.

# అర్బన్ ఓటరు బద్ధకం వీడేనా..?



హైదరాబాద్:గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి. 2018 ఎన్నికల్లో 45 నుంచి 60 శాతం మధ్యలోనే ఆ నియోజకవర్గాల్లో ఓటింగ్ నమోదైంది. ఒక్క పటాన్ చెరులో మాత్రమే ఓటింగ్ 60 శాతం దాటింది. అర్బన్ లో ఓటింగ్ ఎంత దారుణంగా ఉందో ఈ గణాంకాలు చూస్తే అర్థమవుతుంది. 2018లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కనిష్ట పోలింగ్ శాతం యూకుత్ పుర – 42శాతం మలక్ పేట – 42శాతం జూబ్లీ హిల్స్ – 45శాతం గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి. 2018 ఎన్నికల్లో 45నుంచి 60శాతం మధ్యలోనే ఆ నియోజకవర్గాల్లో ఓటింగ్ నమోదైంది. ఒక్క పటాన్ చెరులో మాత్రమే ఓటింగ్ 60శాతం దాటింది. అర్బన్ లో ఓటింగ్ ఎంత దారుణంగా ఉందో ఈ గణాంకాలు చూస్తే అర్థమవుతుంది. జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఓటు హక్కు ఉన్న 100మందిలో కనీసం 45మంది కూడా పోలింగ్ రోజు బయటకు రాకపోవడం విశేషం. అర్బన్ ఓటర్లలో ఎక్కువ మంది సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటారు. ఓటు హక్కు వినియోగంపై వాట్సప్ స్టేటస్ లు, సోషల్ మీడియాలో మెసేజ్ లు పెడుతుంటారు. కానీ తీరా ఓటింగ్ రోజు మాత్రం అర్బన్ ఓటరు ఇల్లు దాటి బయటకు రాడు అనే అపవాదు ఉంది. దీనికి నిదర్శనం పోలింగ్ శాతమే. ఆ రోజు మీడియాలో సోషల్ మీడియాలో.. ఎప్పటికప్పుడు పోలింగ్ సరళిని పరిశీలించేవారు కూడా ఇంటి బయటకు వచ్చి పోలింగ్ బూత్ కి దారి తీయరు. అందుకే గ్రేటర్ పరిధిలో ఓటింగ్ శాతం దారుణంగా ఉంది. ఇక గ్రామీణ ప్రాంతాల్లోనే పోలింగ్ శాతం ఎక్కువగా కనపడుతోంది. పట్టణాల్లో ఉన్నవారు కూడా తమ సొంత ఊళ్లకు వెళ్లి ఓటు వేసి వస్తుంటారు. పట్టణంలో నివసిస్తూ ఇక్కడే ఓటు ఉన్నవారు మాత్రం కనీసం పోలింగ్ బూత్ వరకు కూడా వెళ్లరు. గ్రామీణ నియోజకవర్గాల్లో 2018 ఎన్నికల్లో మధిరలో 92 శాతం పోలింగ్ నమోదైంది. పాలేరులో కూడా 92శాతం పోలింగ్ జరిగింది. మునుగోడులో 91శాతం, భువనగిరిలో 90శాతం, వైరా, సత్తుపల్లి, కోదాడలో 89శాతం పోలింగ్ జరిగింది. పట్టణాలతో పోల్చి చూస్తే పల్లెటూళ్లలోనే ఓటర్లు పోలింగ్ స్టేషన్లకు పోటెత్తుతారు. తమ ఓటు హక్కుని వినియోగించుకుంటారు.

## రాజేంద్రనగర్ పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం, రూ.2 కోట్ల మేర ఆస్తినష్టం



రాజేంద్రనగర్ : రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గగన్ పహాడ్ పారిశ్రామిక వాడలోని ఓ థర్మకోల్ ఫ్యాక్టరీలో భారీగా మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగిసిపడుతుండడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన నల్లని పొగ వ్యాపించింది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగోలి ఈపీఎస్ థర్మకోల్ కంపెనీలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేస్తున్నారు. ఈ ప్రమాదంలో దాదాపు రూ.2 కోట్ల ఆస్తి నష్టం జరిగిందని కంపెనీ యాజమాన్యం తెలిపింది. ప్రమాదానికి కారణంపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

## ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో మహిళా ఓటర్లే నిర్ణేతలు

**ఖమ్మంలో 12,16,796 మంది ఓటర్లు**



ఖమ్మం :జిల్లాలో మొత్తం 12 లక్షల 16 వేల 796 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళలు 6 లక్షల 27 వేల 553 కాగా, పురుషులు 5 లక్షల 89 వేల 165గా నమోదయ్యారు. ఖమ్మం నియోజకవర్గంలో అత్యధికంగా 3 లక్షల 22 వేల 996 మంది ఓటర్లు ఉండగా, పాలేరులో 2 లక్షల 36 వేల 287, మధిరలో 2 లక్షల 21 వేల 326 మంది, వైరాలో ఒక లక్షా 93 వేల 069 మంది, సత్తుపల్లి నియోజకవర్గంలో 2 లక్షల 43 వేల 118 మంది ఓటర్లుగా నమోదయ్యారు. కాగా ఈ జిల్లాలో 78 మంది ట్రాన్స్ జెండర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. (మిగతా 2లో..)

SNEHA MACS
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
PAY BACK TO SOCIETY SNEHA CLUB
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 23 YEARS CELEBRATIONS

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/-* షరతులు వర్తిస్తాయి |

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## బంగారు తెలంగాణ ఉత్తి మాటగనే మిగిలింది




తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి బంగారు తెలంగాణ ఉత్తి మాటగనే మిగిలిందని తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం అన్నారు. బంగారు తెలంగాణ అంటేనిధులు, సాగునీరు, ఉపాధి ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతుంది అని ఆశించాం కానీ 10 సంవత్సరాలలోబంగారు తెలంగాణ కలగానే మిగిలిందని అన్నారు. రాష్ట్రంలో ఆశించిన కళ గున పోతుందని మోసపోయారని ప్రసంగించారు. తాండూర్ కాంగ్రెస్ అభ్యర్థి బి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ఇచ్చిన మేరకు పథకాలు అమలు చేయలేదని మూడు ఎకరాల భూమి ఉత్తి మాటకనే మిగిలిందని, దళిత బంధు పథకం దళితులకు అందించలేదని అనేక పథకాలు ఉత్తి మాట గా మిగిలాయని కెసిఆర్ రోజుకొక హామీ ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుల అధికార ప్రతినిధి కల్వ సుజాత మాట్లాడుతూ ప్రజలను కేసీఆర్ నమ్మించి మోసం చేశారని రానున్నది కాంగ్రెస్ వ్యక్తం చేశారు. కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ మాట్లాడుతూ ఉద్యోగ భృతి ఉత్తి మాట గానే మిగిలిందని బంగారు తెలంగాణ సాధించలేదని అన్నారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు మురళీకృష్ణ,తాండూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు వడ్డే శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో తుమ్మల, సత్తుపల్లిలో మట్టా గెలుపు ఖాయం

### తెలుగు యువత నాయకులు రెడ్డి గోపిరెడ్డి



తల్లాడ, నవంబర్ 29 (ప్రజాపాలన న్యూస్): ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లిలో మట్టా రాగమయి గెలుపు ఖాయమని తెలుగుదేశం తెలుగు యువత తల్లాడ మండలం గొల్లగూడెం నాయకులు బీరెడ్డి గోపిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అన్ని వర్గాలకు ఉపయోగకరంగా ఉందన్నారు. మాజీ మంత్రిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాను తుమ్మల అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. సత్తుపల్లిలో మట్టా దయానంద్, రాగమయి దంపతులు గత 20 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి పదవిలో ఉన్న లేకపోయినా ఈ ప్రాంత ప్రజల గుండెల్లో సుస్థిర స్థానంసంపాదించుకున్నారన్నారు. దీంతో వారిద్దరి గెలుపు నల్లేరుపై నడకేనన్నారు. తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించిందన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత మహిళా సంఘాలు అందరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓట్లు వేసి జిల్లాలో 10కి 10 సీట్లు సాధించాలని గోపిరెడ్డి పిలుపునిచ్చారు.

## ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో మహిళా ఓటర్లే నిర్ణేతలు

(మొదటిపేజీ తరువాయి)



భద్రాద్రి జిల్లాలో 9,66,439 మంది ఓటర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 9 లక్షల 66 వేల 439 మంది ఓటర్లు ఉండగా ఇందులో మహిళలు 4 లక్షల 94 వేల 650 మంది కాగా, పురుషులు 4 లక్షల 71 వేల 745 మంది ఉన్నారు. ఈ జిల్లాలో 44 మంది ట్రాన్స్ జెండర్లు ఓటర్లుగా నమోదయ్యారు. పినపాక నియోజకవర్గంలో మొత్తం ఒక లక్ష 98 వేల 402 మంది, ఇల్లందులో 2 లక్షల 19 వేల 569 మంది, కొత్తగూడెంలో 2 లక్షల 43 వేల 846 మంది, అశ్వారావుపేటలో ఒక లక్ష 55 వేల 961 మంది, భద్రాచలం నియోజకవర్గంలో ఒక లక్ష 48 వేల 661 మంది ఓటర్లు ఉన్నారు.

ఉమ్మడి జిల్లాలో 21,83,235 మంది ఓటర్లు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మొత్తం పది నియోజకవర్గాల్లో 21 లక్ష 83 వేల235 మంది ఓటర్లు ఉండగా, ఇందులో మహిళలు 11 లక్షల 22 వేల 203 మంది ఉండగా పురుషులు 10 లక్షల 60 వేల 910 మంది ఉన్నారు. అలాగే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 122 మంది ట్రాన్స్ జెండర్లు ఓటర్లుగా నమోదయ్యారు.

మహిళలే నిర్ణేతలు

ఉమ్మడి జిల్లాలో మహిళా ఓటర్లే అధికంగా ఉండటంతో జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో వారే అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించే నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. కాగా అధికార యంత్రాంగం ఎన్నిక నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భద్రాద్రి జిల్లాలో అధిక భాగం ఏజెన్సీ ప్రాంతం ఉండటంతో పాటు, నక్సల్స్ హెచ్చరికల నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ ప్రాంతంలో ప్రత్యేక బలగాలను రంగంలోకి దించింది. భద్రతా దళాలు ఏజెన్సీని జల్లెడ పడుతున్నాయి.

# ఓటింగ్ పెంచేందుకు దృష్టి

హైదరాబాద్, నవంబర్ 29, :తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఇక ఓటింగ్ మిగలింది. తమ సపోర్టర్ల అందరితో ఓట్లు వేయించుకోవడానికి రాజకీయ పార్టీలు చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తాయి. కానీ జనం ఆసక్తి చూపించపోతే మాత్రం ఓటింగ్ శాతం పెరగదు. దేశంలో ఇతర రాష్ట్రాలతో తెలంగాణలో పోలింగ్ శాతం కాస్త బెటర్ గానే ఉంటుంది. 70 నుంచి 75 శాతం మధ్య ఓటింగ్ నమోదవుతోంది. కానీ పాతిక శాతం మంది ఓటింగ్ కు దూరంగా ఉండటం అంటే.. చిన్న విషయం కాదు. పైగా పట్టణాల్లో పోలింగ్ శాతం యాభై శాతం వరకే ఉంటోంది. ఎంత ఎక్కువ మంది ఓటు వినియోగించుకుంటే ప్రజాస్వామ్యం అంత బలంగా ఉంటుంది. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి ప్రశ్నించి హక్కు ఇచ్చేది ఓటు. మన రాష్ట్ర .. దేశ స్థితిగతులనే మార్చే శక్తి ఓటుకు ఉంది. ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరం. కానీ చాలా మంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి, సమాజం పురోగతి సాధించాలి, మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండడమే కాదు ఓటూ ముఖ్యమే. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. ఓటు వేయకపోతే పౌరుడిగా బాధ్యతల్లో ఫెయిల్ అయినట్లే. ఓటు హక్కు వల్ల రాజకీయాల్లో ప్రజల భాగస్వామ్యం పెరుగుతుంది. ఫలితంగా ఎన్నికల్లో ప్రభావం చూపుతున్న కులం, మతం, ధనం లాంటి అంశాల ప్రభావం తగ్గే అవకాశం ఉంది. ఓటు విలువ తెలియక కొంత మంది ఓటింగ్‌కు దూరం అవుతుంటే, ఓటు ప్రాముఖ్యత తెలిసినా నిర్లక్ష్యంతో మరికొంత మంది ఓటు వేయటానికి అనాసక్తిని ప్రదర్శిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో, విద్యావంతులు నివసించే ప్రాంతాల్లో 50 శాతం ఓటు నమోదు కావడమే గగనమైపోతోంది. అభ్యర్థులు ఎవరూ నచ్చక ఓటు వేయడానికి దూరంగా ఉండే వాళ్ళని పోలింగ్ కేంద్రాలకు రప్పించడానికి ఎన్నికల సంఘం 'పై అభ్యర్థులు ఎవరూ కాదు ఆప్షన్ చేర్చిన ప్రయోజనం కానరావడం లేదు. ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంలో ఉన్నతమైన చట్టసభలలో నిజాయితీపరులు, సమర్ధులు, సేవా గుణం ఉన్నవారు పోటీ చేసి గెలుపొందడం వల్ల రాజ్యాంగ నిర్మాతలు కలలు కన్న దేశ భవిష్యత్తుకు, సమాజ నిర్మాణానికి పునాదులు పడతాయి. 2019లో జరిగిన 17వ లోకసభ ఎన్నికల్లో 67 శాతం మాత్ర మే ఓటింగ్ నమోదయింది. పట్టణాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటోంది. ముఖ్యంగా హైదరాబాద్ వంటి సిటీల్లో రాను రాను పోలింగ్ తగ్గుతోంది. 2014లో హైదరాబాద్‌లో 53శా తం పోలవగా 2018 లో 51 శాతం మాత్రమే నమోదైంది. విద్యావంతులు ఉండే నగరం.. చైతన్యవంతులయిన నగరం.. ఓటు హక్కు తెలిసిన నగరంలో.. ఇలా తక్కువ ఓటింగ్ ఎందుకు నమోదవుతోంది..?., ఒక్క సారి కాదు.. హోరాహోరీగా ఎన్నికలు జరిగి.. దాదాపు ప్రతి ఇంట్లోనూ.. ఎన్నికల గురించి... చర్చ జరిగే రోజులు ఇవి. ఇలాంటి సందర్భాల్లోనూ.. ఓటింగ్ ఎందుకు తక్కువ నమోదవుతోంది. సెలవు ఇచ్చి మరీ ఓటు వేయమంటే.. ప్రజలు వేయడం లేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. దేశంలో ప్రజాస్వామిక ఫలాలు అధికంగా అనుభవిస్తున్న విద్యావంతులు, పట్టణ ప్రాంతాలు, మహానగరాల్లోని సంపన్న వర్గాలు ఓటింగ్ పట్ల అనాసక్తిని ప్రదర్శిస్తున్నారు. దీనికి భిన్నంగా ప్రజాస్వామ్య ప్రయోజనాలకు దూరంగా ఉన్న వర్గాల ప్రజలే ఓటు వేయడానికి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ తమ విద్యుక్త ధర్మాన్ని నెరవేరుస్తున్నారు. ఎన్నికల కమిషన్ ఓటింగ్ శాతాన్ని పెంపొందించడానికి ఎన్ని చర్యలు తీసుకుంటున్న ప్రయోజనం కనిపించడం లేదు. అనేక దేశాల్లో ఓటు హక్కును వినియోగించు కోవడం తప్పనిసరి. బెల్జియం, ఆస్ట్రేలియా, సింగపూర్ లాంటి దేశాల్లో ఓటు వేయనట్లయితే జరిమానాలు విధిస్తారు. భారత దేశంలో కూడా నిర్బంధ ఓటింగ్ విధానం ప్రవేశపెడితే ప్రయోజనం ఉంటుందనే చర్చ రావడానికి కారణం... 30 శాతం మంది ప్రజలు ఓటింగ్ కు దూరంగా ఉంటూండమే. అయితే ఓటు వినియోగం పర్సంటేజీ తక్కువగా నమోదవడానికి ఓటర్ల జాబితాలో పొరపాట్లు కూ? కారణమన్న విమర్శలు ఉన్నాయి. ఓటరు గుర్తింపు కార్డులున్నా ఓటరు జాబితాలో పేరు లేకపోవటం, దరఖాస్తు చేసుకున్నా.. ఓటు ఇవ్వకపోవడం... అలాగే.. ఊళ్లలో ఓట్లు ఉన్నా.. డూప్లికేటింగ్ ఎక్కువగా ఉండటం వల్ల.. ఈ పరిస్థితి తలెత్తింది. ఊళ్లలో ఓట్లు ఉన్న వారు. .. తమ ఊరి నుంచి వచ్చే ఒత్తిడి.. రానుపోను చార్జీలకు తోడు.. పైన ఎంతో కొంత రాజకీయ పార్టీలు ఇస్తూండటంతో.. ఊళ్లలోనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళ్తారు. ఇలాంటి పరిస్థితుల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంది. ఇక్కడ తప్పు ఓటర్లదే కాదు.. సమగ్రంగా ఓటర్ జాబితా తయారు చేయాల్సిన వారిది కూడా ఉంది. ప్రజాస్వామ్యానికి మూలం ఓటు కాబట్టి అన్ని వైపుల నుంచి ఓటు విషయంలో పవిత్రంగా వ్యవహరిస్తే మన ప్రజాస్వామ్యం ఎప్పటికీ సజీవంగా ఉంటుంది. లేకపోతే బనానా రిపబ్లిక్ గా మారిపోతుంది.

## పీక్స్ కు చేరిన ప్రలోభాలు...

హైదరాబాద్, నవంబర్ 29,:ఓటును నోటుతో కొనే పర్వం పతాకస్థాయిలో చేరుతోంది. నడి బజారులో ఓటనే వజ్రాయుధాన్ని చిల్లర పైసలకు కొనే సామదాన దండోపాయం భీకరంగా సాగుతోంది. నోట్ల కట్టలతో ఐదేళ్ల ప్రజల భవిష్యత్తును తాకట్టుపెట్టే బేరం రంజుగా జరుగుతోంది. ఏ ఒక్క ఓటునూ వదులుకోవడానికి సిద్ధంగాలేని అభ్యర్థులు ధనాన్ని వెదజల్లేందుకు వెనకాడ్డం లేదు. పోటాపోటీ రాజకీయంలో ప్రతీ ఓటు కీలకమైనదని భావిస్తున్న అభ్యర్థులు.. ఏ చిన్న అవకాశాన్నీ మిస్ చేసుకోవడానికి రెడీగా లేరు. వచ్చే ఐదేళ్ల కాలానికి కీలకమైన ఈ రెండు రోజుల్లో ప్రతీ క్షణాన్ని ఎంతో విలువైనదిగా లెక్కకడుతూ ఓటుకు నోటు చొప్పునా కొనేస్తున్నారు. అలా ప్రచారపర్వం ముగిసిందో లేదో నోట్ల సంచులు, ఓటర్ల జాబితాను వెంటబెట్టుకుని ఇల్లిళ్లు తిరగడం మొదలుపెట్టారు.కులసంఘాలు, మహిళా సంఘాలను ఆకట్టుకునేందుకు అన్ని మార్గాలనూ అన్వేషిస్తున్నారు. డబ్బు, మద్యం, మాంసం, బంగారం ఇలా వారు ఏది కోరితే వాటిని ఇచ్చేందుకు డబ్బులు వెదజల్లుతున్నారు. గంపగుత్తగా ఓట్లు వేయించుకునేలా కుల సంఘాలపై కాసుల వల కురిపిస్తున్నారు. ఓటర్ల సంఖ్యను బట్టి సింగిల్ పేమెంట్ తో సెటిల్మెంట్ చేసుకునేందుకు సై అంటే సై అంటున్నారు. పంపకాల సమయంలో పోలీసులు, ఇతర ఎన్నికల పర్యవేక్షణ అధికారులకు చిక్కకుండా ఉండేందకు పకబ్బందీ ఏర్పాట్లు సెట్ చేసుకుంటున్నాయి.మేడ్చల్ జిల్లా చెంగిచర్ల క్రాస్ రోడ్ దగ్గర ఓ కారులో పెద్ద ఎత్తున డబ్బు సంచులు లభ్యమయ్యాయి. బీఆర్ఎస్ నేతలు.. కారులో డబ్బులు తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో.. కాంగ్రెస్ నాయకులు కారును అడ్డగించారు. కారులో 5 వందలు, 2 వందల నోట్ల కట్టలు ఉన్న బ్యాగులు గుర్తించారు. కారులో ఉన్న వ్యక్తి గురించి ఆరా తీయగా.. సీఐ అంజిత్ రావు పేరుతో ఉన్న ఐడీ కార్డు లభ్యమైంది. పోలీసు అయ్యి ఉండి బీఆర్ఎస్ తరఫున డబ్బులు పంచుతున్నారన్న కోపంతో.. సీఐ అంజిత్‌రావుపై దాడి చేశారు కాంగ్రెస్ నేతలు. వెంటనే సమాచారం తెలుసుకుని అక్కడికి చేరుకున్న ఎన్నికల అధికారులు.. డబ్బును, కారును స్వాధీనం చేసుకున్నారు. అంజిత్‌రావు వరంగల్ అర్బన్ సీఐగా చెబుతున్నారు. దొరికిన డబ్బు మంత్రి మల్లారెడ్డికి చెందినదిగా ఆరోపిస్తున్నారు కాంగ్రెస్ నేతలు.అన్ని చోట్లా 144 సెక్షన్ అమల్లో ఉన్నా.. నేతలు, పార్టీల కార్యకర్తలు క్యాష్ కొట్టు.. ఓటు పట్టు అన్నట్టుగా పావులు కదుపుతున్నారు. ఇక ఓటర్లను మద్యం మత్తులో నింపేందుకు కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వైన్‌షాపులు బంద్ అయ్యాయి. సీ విజిల్ ద్వారా ఎవరు ఫిర్యాదు చేసినా, వెంటనే యాక్షన్ తీసుకుంటున్నామని ఈసీ చెబుతోంది! ప్రలోభాలకు గురిచేసినా, డబ్బు, మద్యం, ఇతరాత్ర ఏమైనా ఉంటే నిర్భయంగా కంప్లయింట్ చేయవచ్చని ఎన్నికల కమిషన్ కోరుతోంది! డబ్బు, మద్యం పంపిణిపై ఈసీ గట్టి నిఘా పెట్టింది. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా వాహనాల తనిఖీ ముమ్మరంగా సాగుతోంది. సరిహద్దుల్లో ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టారు. ఫోర్ వీలర్, టూ వీలర్ తేడా లేకుండా తనిఖీ చేస్తున్నారు. ఈసీ నిబంధనల మేరకు నాన్ లోకల్స్, నియోజకవర్గానికి చెందని నేతలు వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో డబ్బులు పంచుతున్నారంటూ ప్రత్యర్థి పార్టీలపై ఆరోపణలు చేశారు బండి సంజయ్. అటు గోషామహల్ లోనూ రాజాసింగ్ ఇలాంటి ఆరోపణలే చేశారు.అన్ని పార్టీలకూ సైలెంట్ డే రోజు కీలకంగా మారనుంది. ఓటర్ మూడ్‌ను బట్టి అన్ని పార్టీలు పోల్ మే

### నేడు చింతమడకలో సీఎం కేసీఆర్, జూబ్లీహిల్స్ లో చిరంజీవి

## ప్రముఖులు ఓటు వేసేది ఇక్కడే?



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా సిద్దిపేట జిల్లా చింతమడక గ్రామంలోని 13వ పోలింగ్ కేంద్రంలో సీఎం కేసీఆర్ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

టాలీవుడ్ ప్రముఖులు ఓటు వేసేది ఇక్కడే

జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ (పోలింగ్ బూత్ 165) – మహేశ్‌బాబు, నమ్రత, మంచు మోహన్‌బాబు, విష్ణు, లక్ష్మి, మనోజ్

జూబ్లిహిల్స్ పబ్లిక్ స్కూల్(పోలింగ్ బూత్ 164)– విజయ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ, శ్రీకాంత్ , రాఘవేంద్రరావు, జీవిత, రాజశేఖర్

ఎఫ్ఎస్సీసీ (పోలింగ్ బూత్ 160)– విశ్వక్‌సేన్

పోలింగ్ బూత్ 166 – దగ్గుబాటి రాణా, సురేశ్ బాబు

జూబ్లీహిల్స్ క్లబ్ (పోలింగ్ బూత్ 149)– చిరంజీవి, సురేఖ, రాంచరణ్, ఉపాసన, నితిన్

ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ(పోలింగ్ బూత్ 157)– రవితేజ

ఓబుల్‌రెడ్డి స్కూల్(పోలింగ్ బూత్ 150)– జూనియర్ ఎన్టీఆర్, ప్రణతి

బీఎస్ఎన్ఎల్ సెంటర్ (పోలింగ్ బూత్ 153)– అల్లు అర్జున్, స్నేహారెడ్డి ,అల్లు అరవింద్, అల్లు శిరీష్

వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్(పోలింగ్ బూత్ 151)– నాగార్జున, అమల, నాగచైతన్య, అఖిల్

మణికొండ హైస్కూల్– ప్రభాస్, అనుష్క, వెంకటేశ్, బ్రహ్మానందం

షేక్ పేట్ ఇంటర్నేషనల్ స్కూల్– రాజమౌళి, రామారాజమౌళి

రోడ్ నెం.45, జూబ్లీహిల్స్ %––%ఆర్థిక సహకార సంస్థ– అల్లరి నరేశ్

యూసఫ్‌గూడ చెక్‌పోస్టు ప్రభుత్వ పాఠశాల– తనికెళ్ల భరణి

## వాళ్లంతా మృత్యుంజయులు

ఉత్తరకాశీ : వాళ్లంతా మృత్యుంజయులు.. ఉత్తరాఖండ్ ఉత్తరకాశీ టన్నెల్‌లో గత 17 రోజులుగా నరకం చూసిన 41 మంది కార్మికులు సురక్షితంగా బయటపడ్డారు. ఒక్కొక్కరు బయటకు తీసుకొచ్చారు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది. బయటకు వచ్చిన కార్మికులను వెంటనే అంబులెన్స్‌ల్లో ఆస్పత్రికి తరలించారు. .అత్యవసర వేళ్లలో ఉపయోగించడానికి ఆర్మీ హెలికాప్టర్‌ను కూడా రెడీ చేశారు. కార్మికుల కోసం 41 వార్డులను కూడా ఆస్పత్రిలో సిద్ధం చేశారు. సిల్క్యారా టన్నెల్‌లో ఈనెల 12వ తేదీన కార్మికులు చిక్కుకుపోయారు.. 41 మందిని రక్షించడంతో వాళ్లంతా ఊపిరి పీల్చుకున్నారు.ఎస్కేప్ పైప్ నుంచి కార్మికులను బయటకు తీసుకొచ్చారు. టన్నెల్ నుంచి బయటకు వచ్చిన కార్మికులు ఆరోగ్యంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. సహాయక చర్యలను ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి స్వయంగా పర్యవేక్షించారు. టన్నెల్ లోపలికి వెళ్లి పరిస్థితిని ఆయన స్వయంగా సమీక్షించారు.ర్యాట్‌హోల్ మైనింగ్ సిబ్బంది సహాయక చర్యల్లో కీలకపాత్ర పోషించారు. ప్రస్తుతం అయితే వారికి ఆహారం, నీరు, గాలి పంపిస్తున్నారు..కోట్లాది మంది భారతీయుల ప్రార్థనలు ఫలించాయి. ఉత్తరాఖండ్ సొరంగంలో చిక్కుకొని 17 రోజులుగా బిక్కుబిక్కుమంటూ గడిపిన కార్మికులు ఒక్కొక్కరు బయటకి వస్తున్నారు. అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. విదేశీ యంత్రాలు విఫలమైన వేళ.. దేశీయ నిపుణుల శ్రమ ఫలితాలను ఇచ్చింది. 'ర్యాట్ హోల్ మైనర్లు' (బొగ్గు గనుల్లో సన్నని మార్గాలను తవ్వడంలో నిపుణులు) అద్భుతం చేశారు. సోమవారం రాత్రి నుంచి మెరుపు వేగంతో తవ్వకాలు చేపట్టినే 12 మంది ర్యాట్ హోల్ మైనర్లు.. 57 మీటర్ల డ్రిల్లింగ్ పూర్తి చేసి.. కూలీలు ఉన్న ప్రాంతానికి చేరుకున్నారు. ఆ తర్వాత గొట్టాన్ని పంపించి అందులో నుంచి కార్మికులను ఒక్కొక్కరిని బయటకు తీసుకొస్తున్నారు. టన్నెల్ వెలువల అప్పటికే సిద్ధంగా ఉంచిన అంబులెన్స్‌లలో కూలీలను ఆసుపత్రికి తరలిస్తున్నారు.17 రోజుల తర్వాత బయటకు వచ్చిన తమ వారిని చూసి కుటుంబసభ్యుల కళ్లు ఆనందభాష్పాలతో చెమ్మగిల్లాయి. మొత్తం 41 మంది కార్మికులను సహాయక బృందాలు బయటకు తీసుకొచ్చాయి. ఈ ఆపరేషన్‌లో ఆస్ట్రేలియాకు చెందిన ఆర్నాల్డ్ డిక్స్ కీలక పాత్ర పోషించారు.ఉత్తరాఖండ్‌లోని ఉత్తర్‌కాశీలోని సిల్క్‌యారా సొరంగంలో నవంబరు 12న కార్మికులు పనులు చేస్తుండగా.. టన్నెల్ కొంత భాగం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో 41 మంది కూలీలు అందులో చిక్కుకున్నారు. 2 కి.మీ. పొడవైన సొరంగం ముందుభాగంలో 200 మీటర్ల మేర మూసుకుపోవడంతో బయటికి వచ్చే మార్గం లేకుండాపోయింది.టన్నెల్‌లో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు రెస్క్యూ సిబ్బంది 17 రోజులుగా అలుపెరుగని పోరాటం చేశారు. తొలుత సొరంగంలోకి రంధ్రం చేసి బయటి నుంచి తాగునీరు, ఆహారం, ఔషధాలు లాంటివన్నింటినీ అందించారు. వారితో మాట్లాడి ధైర్యం చెప్పారు. వారి క్షేమ సమాచారాన్ని ఎప్పటికప్పుడు కుటుంబసభ్యులకు అందజేశారు.టన్నెల్‌లో 57 మీటర్ల వరకు తవ్వి, గొట్టపు మార్గాన్ని వేయగలిగితే కూలీల వద్దకు చేరుకోవచ్చని గుర్తించిన అధికారులు ఆ దిశగా ఆపరేషన్ చేపట్టారు. అయితే, కార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు చేపట్టిన సహాయక చర్యల్లో అడుగడుగునా సవాళ్లు ఎదురయ్యాయి. వర్షాలు, మంచు తదితర ప్రతికూల వాతావరణ పరిస్థితులు అడ్డంకులు సృష్టించాయి. అమెరికా నుంచి తెప్పించిన ఆగర్ యంత్రంతో డ్రిల్లింగ్ చేపట్టగా.. 47 మీటర్లు తవ్విన తర్వాత సొరంగంలో ఇనుపపట్టీ అడ్డు రావడంతో బ్లేడు విరిగిపోయింది.ఈ దశలో ర్యాట్ హోల్ మైనర్లను రంగంలోకి దింపారు. వీరు మాన్యువల్‌గా డ్రిల్లింగ్ చేపట్టారు. ఇదే సమయంలో టన్నెల్‌లో చిక్కుకున్న ఆగర్ మిషన్ శిథిలాలను కట్టర్ సాయంతో తొలగించారు. సోమవారం రాత్రి నుంచి విరామం లేకుండా తవ్వకాలు చేపట్టడంతో 57 మీటర్ల డ్రిల్లింగ్ పూర్తయ్యింది. ఆ తర్వాత కూలీలు ఉన్న ప్రాంతం వరకు గొట్టాన్ని పంపించి అందులో నుంచి ఒక్కొక్కరినీ బయటకు తీసుకొచ్చారు.41 మందిలో ఒక్కొక్కరిని తరలించేందుకు 3–5 నిమిషాల సమయం పడుతుందని అంచనా వేశారు పూర్తి తరలింపునకు 3–4 గంటలు పట్టవచ్చని భావిస్తున్నారు.చిన్యాలిసౌర్ ఎయిర్‌స్ట్రిప్‌లో చినూక్ హెలికాప్టర్ ను సిద్ధం చేసి ఉంచారు. అయితే ఈ హెలికాప్టర్ సాయంత్రం 4:30 లోపే టేకాఫ్ అవ్వాలి. రాత్రి పూట ఇది ఎగరకూడదు.

## నరసరావుపేట టౌన్ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షులు పంగులూరి విజయ్ కుమార్, జయమ్మల వివాహ వేడుకలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 29( ప్రజా పాలన ప్రతినిధి.): నరసరావుపేట బాప్టిస్ట్ చర్చి చైర్మన్ పంగులూరి విజయకుమార్ యొక్క 22వ వివాహ వేడుకలు బాప్టిస్ట్ చర్చి విశ్వాసులు అనుబంధ గ్రామాల పాస్టర్లు మరియు బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవరెండ్ మున్నంగి ఎలీషా పంగులూరి విజయకుమార్ జయమ్మ దంపతులను ఆశీర్వదించి ఘనంగా సన్మానించినారు .ఈ సందర్భంగా పాస్టర్ రెవరెండ్ మున్నంగి ఎలీషా మాట్లాడుతూ పంగులూరి విజయకుమార్ దేవునియందు భయభక్తులు కలిగి సంఘము యొక్క విశ్వాసులకు నమ్మకమైనటువంటి దాసునిగా దేవుని పరిచర్యను చేస్తూ దేవుని యొక్క పరిచర్యను విస్తారపరిచే విధంగా ఆ దేవుడు విజయకుమార్ యొక్క దంపతులను వాడుకోవాలని మరియు విజయ్ కుమారి యొక్క దంపతులకు ఆ యొక్క దేవాతి దేవుడు నిండు నూరేళ్లు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా



పల్నాడు జిల్లా .నరసరావుపేట .నవంబర్ 29 ( ప్రజా పాలన ప్రతినిధి.): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి లోని సీఎం క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా. బుధవారం ఉదయం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ ఆఫీస్ వద్ద వందమంది ఎస్సీ కార్మికులకు సప్లై కార్మికులకు సెప్టిక్ ట్యాంక్ వాహనాలను అందజేశారు. ఈ సందర్భంగా స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ కందుల ఎజ్రా మాట్లాడుతూ ఈరోజు సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలవడం జరిగిందని తెలిపారు ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నందుకు సీఎం జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మెగా కన్వెన్షన్ హాల్ ప్రారంభం



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 29 (ప్రజా పాలన ప్రతినిధి.)నరసరావుపేట పట్టణంలోని నూతనంగా నిర్మించిన మెగా కన్వెన్షన్ హాల్ ను రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామి రెడ్డి మరియు నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని అనంతరం షేక్ షౌకత్ అలీ మరియు సర్తాజ్ ఆలీ బ్రదర్ కు అభినందనలు తెలిపారు..ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## జగ్గంపేటలో అర్ధనారీశ్వరుడు విగ్రహ ప్రతిష్టాపన



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక శెట్టిబల్జిపేట శివారు వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ధన సత్తమ్మ అమ్మవారి ఆలయం వద్ద అర్ధనారీశ్వరుడు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరిగింది. ఈ విగ్రహాన్ని జగ్గంపేట వాస్తవ్యులు సంగిరెడ్డి గణేశ్వరరావు, వీర్రాజు దంపతులు అందించడం జరిగింది. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎస్వీఎన్ అప్పలరాజు, వైభోగుల కొండబాబు యాదవ్, సిమ్మా ముత్యాలు, పాలిక వీరబాబు, కొప్పు అర్జున్, సింహా దుర్గాప్రసాద్, కాకర నాగేశ్వరరావు, కిల్లి శంకర్, సంగిరెడ్డి వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర వ్యాప్తంగా "ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి"



పల్నాడు జిల్లా .నరసరావుపేట .నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి): ఇదివరకు ఎన్నడూ లేని విధంగా ఎన్నడూ చూడని విధంగా ప్రతి పట్టణాల్లో, గ్రామాల్లో లివైయస్ జగన్మోహన్ రెడ్డిలి ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందని నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారము నరసరావుపేట పట్టణంలోని 7వ వార్డులోని సచివాలయంలో మంగళవారం వై ఏపీ నిడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆ సచివాలయం పరిధిలో అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన పట్టికను మా నమ్మకం నువ్వే జగన్ పేరిట ఆవిష్కరించారు. అనంతరం స్థానికి పార్టీ నాయకులుతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి వార్డులో స్థానికులతో సమావేశమయ్యారు. వారిని ఉద్దేశించి లిగౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లిజగన్మోహన్ రెడ్డిలి గారు వచ్చిన తర్వాత రాకముందు గల తేడాలను ప్రతి ఒక్కరూ గమనించి ప్రజలకు అవగాహన పరిచి 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్సీపి గెలిపించే దిశగా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. లిజగన్మోహన్ రెడ్డి గారులి ఇదివరకు పాలించిన ప్రభుత్వాలు గానీ నాయకులను కానీ వాళ్ల పార్టీ వాళ్లకి వాళ్లకు ఎవరు ఉపయోగపడతారో అనుకున్నరో వాళ్ళకే సంక్షేమ పథకాలు అమలు చేసిన పరిస్థితులు ఉన్నాయని లిజగన్మోహన్ రెడ్డి గారులి అవి చూడకుండా అర్హత ఒకటే ప్రామాణికంగా తన మన బేదం లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ జగన్ వెంట నిలవాలని చెప్పారు. ఈ వార్డు లోని సచివాలయం పరిధిలో గల రూ.21 కోట్ల 10 లక్షల రూపాయలు ప్రజా సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఖర్చు చేసిందని చెప్పారు. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని సమీక్షించి భవిష్యత్తులో జరగాల్సిన వాటి గురించి కూడా చర్చించారు. లిజగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాతే ఇంత అద్భుతమైన అభివృద్ధి ఇక్కడ చూడగలుగుతున్నామని చెప్పారు. ఇంత జరుగుతున్నా ప్రతిపక్షాలు అభివృద్ధి చేయడం లేదు సంక్షేమ పథకాలు ఇచ్చి ప్రజలను సోమర్లను చేస్తున్నారని విమర్శించడం తగదన్నారు. అటువంటి వ్యాఖ్యలు ఎవరైనా చేస్తే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు ఇన్చార్జిలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, సచివాలయ కన్వినర్ లు, సచివాలయ గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం



పోరుమామిళ్ల ప్రజా పాలన ప్రతినిధి : బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి, డి కోడూరు మండలం ఇంచార్జ్ రామలక్ష్మయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జ్ నుసిమి గౌస్ పీర్ మాట్లాడుతూ రామసముద్రం, అక్కుపాలెం, బి కోడూర్, గుంతపల్లి గ్రామాలలో పోరుమామిళ్ల టౌన్ విజన్ కోచింగ్ సెంటర్ ప్రాంగణంలో డిసెంబర్ 6న జరుగు బహుజన రాజ్యాధికార చైతన్య సభ కరపత్రాలను పంపిణీ చేస్తూఎన్నో ఏళ్లుగా అగ్రకుల పార్టీలు అధికార దాహం తో పేద ప్రజలను మత్తులోముంచి,పేదరికాన్ని ఆసరగా చేసుకొని,డబ్బులు ఎర గా వేసిఓట్లు దండుకొని, రాజ్యాధికారం తమ గుప్పిట్లో పెట్టుకొని మన నోట్లో మట్టి గొట్టి,కులాలు గా, మతాలు గా, వర్గాలు గా,విభజించిఉచిత పథకాల తో మనల్ని మభ్యపెట్టి...వాళ్ళు రాజభోగాలు అనుభవిస్తూ, మనల్ని బిచ్చగాళ్ళు గా మార్చేశారు.ఇన్నాళ్లు బహుజన రాజకీయాలకు బలమైన నాయకుడు లేక, వెలి బోయిన మన రాజకీయాలకుఊపిరి పోయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బొక్క పరంజ్యోతి గారు, కడప జిల్లా ఇన్చార్జ్ సగిలిగురప్ప గారు బహుజన యువ నాయకులకు అవకాశం ఇచ్చారు. మనం అంటే ఏంటో మన ఐక్యత ఏంటోఈ రాష్ట్ర రాజకీయాలకు రుచి చూపించాల్సిన తరుణం ఆసన్నమైంది ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ప్రజలందరూ ఒక సమూహంగా ఏర్పడి మీ అమూల్యమైన ఓటు బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేయండి వేయించండి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, సావిత్రిభాయ్ పూలే, మహాత్మా జ్యోతిరావు పూలే, ఛత్రపతి శివాజీ మహారాజ్, పెరియార్ రామస్వామి, సంతు రవి దాస్, సాహు మహారాజ్ ,కొమరం భీమ్, అబ్దుల్ కలాం లాంటి ఎందరో మహనీయుల ఆశయసాధనకై కృషి చేస్తూ,భారత రాజ్యాంగమే మ్యానిఫెస్టో గా,మన భవిషత్తు కోసం పోరాడుతున్న,బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకే ఓటయ్యండి.రాజ్యాంగం లోని ఆర్టికల్స్ ని ఒక్కొక్కటిగా మారుస్తూ మనకు మన ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్నా బీజేపీ, వైసిపి, టిడిపి,75 సంవత్సరాలనుండి మనల్ని మోసం చేసిన కాంగ్రెస్ మన పేద జాతులను అధోగతి పాలు చేస్తున్న ఈ రాజకీయా పార్టీలను బొంద పెట్టి,ప్రజాస్వామ్యనికి ఊపిరి పోస్తున్న""బహుజన్ సమాజ్ పార్టీ ""ని బలపరచండి.మహనీయులు మనకోసం, మన ఆత్మగౌరవం కోసం, మనల్ని ఎప్పటికైనా పాలకులను చేయాలని తపించిన ఆశయం కోసం.... వారు కన్న కలలను నిజం చేసినప్పుడే మనం మన మహా పురుషులకు ఇచ్చే నిజమైన ఘన నివాళి. అని ప్రజలకు తెలియజేయడమైనది.

## ప్రజలకు మేలు చేస్తున్న జగన్‌ని మళ్ళీ గెలిపించుకుందాం... గోపిరెడ్డి ని హ్యాట్రిక్‌గా ఎమ్మెల్యేగా గెలిపిద్దాం..



పల్నాడు జిల్లా. నరసరావుపేట రూరల్. నవంబర్ 29( ప్రజాపాలన ప్రతినిధి.): రొంపిచర్ల మండలం సంతగుడి పాడు గ్రామంలో 24 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా కొరకు గ్రామంలో 90 లక్షల రూపాయలతో నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 90 లక్ష రూపాయలతో 11 కె.వి నూతన లైన్ 4 %ఎ, 50 ఎ% మేరకు %ా.ు% లైన్, 300 నూతన విద్యుత్ స్తంభాలు 24 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా పనులు కొరకు గ్రామ పెద్దలతో కలిసి భూమి పూజ నిర్వహించారు. అదే విధంగా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందించిన వివరాలు తెలిపే డిస్ప్లేబోర్డును ఆవిష్కరించారు. ఈ గ్రామంలో 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమం ప్రజలకు అందజేశామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విద్య, వైద్య, వ్యవసాయ, విద్యుత్ రంగాల్లో వినూత్న సంస్కరణలను తీసుకొచ్చి ఇటు సంక్షేమం, అటు అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలోనే అమలవుతున్నాయని చెప్పారు. అందుకే ప్రతి ఒక్కరూ జగన్ వెంట నిలవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన విద్యుత్ అధికారులు డిఈ గారు, ఏడీలు, ఏఈలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల కన్వీనర్, మండల మార్కెట్ యార్డ్ చైర్మన్, జిల్లా యూత్ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, సచివాలయ కన్వినర్ లు, సచివాలయ గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన స్పటిక, నల్ల బెల్లం స్వాధీనం



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్ : పల్నాడు జిల్లా , దాచేపల్లి పట్టణంలోని ఫాతిమా బీఈడీ కాలేజ్ సమీపంలో ఉన్న ఒక గోడౌన్ లో అక్రమంగా నిల్వ ఉంచిన 264 బస్తాలు స్పటిక , నల్ల బెల్లంను స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గురజాల డి.ఎస్.పి పల్లపురాజు మాట్లాడుతూ శ్రీనివాసరావు గోడౌన్ లో వచ్చిన సమాచారం మేరకు సీఐ సురేంద్ర బాబు, ఎస్ఐ సంధ్యారాణి తనిఖీలు నిర్వహించగా నాటు సారాకు ఉపయోగించే 150 బస్తాలు నల్ల బెల్లం,114 బస్తాలు స్పటిక పట్టుకోవడం జరిగిందని, వీటి విలువ సుమారు 5 లక్షల ఉంటుందని అన్నారు. ఈ కేసు కు సంబంధించిన నిందితుడు ప్రస్తుతం పరార్ లో ఉన్నాడని నిందితుడు మీద గతంలో 2019లో దాచేపల్లి పోలీస్ స్టేషన్లో ఇదే కేసు నమోదు చేయడం జరిగిందని, 2023లో సబ్ అధికారులు పట్టుకోవడం జరిగిందని అన్నారు.త్వరలోనే నిందితుని పట్టుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## జగ్గంపేట నియోజకవర్గంలో చేనేత కార్మికులకు చేయూత కల్పిస్తానన్న సూర్యచంద్ర



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి:జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లిజనం కోసం జనసేన మహాయజ్ఞం 721వ రోజులోలి భాగంగా జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ జనసేన పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేస్తున్న ఇంచార్జ్ సూర్యచంద్ర. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేనేత కార్మికులకు, వారి స్వహస్తాలతో నేసే చేనేత వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నియోజకవర్గంలోని చాలా గ్రామాలలో ఉన్న చేనేత కార్మికులు అందరికీ జనసేన పార్టీ అండగా ఉంటుందని అన్నారు. జనసేన పార్టీ గెలిచిన తర్వాత చేనేత కార్మికులు మగ్గాలు కొనుక్కోవడానికి ప్రభుత్వం నుండి సబ్సిడీ ద్వారా లోన్లు ఇప్పించడమే కాకుండా. వారే సొంతంగా ముడి సరుకు కొనుగోలు చేసి చీరలు, వస్త్రాలు తయారుచేసేవిధంగా వారికి ప్రోత్సాహం అందించి, చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుని చేనేత కార్మికులే వ్యాపారవేత్తలుగా ఎదిగే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేత




బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధి : కడప జిల్లా బద్వేల్ లోజాతీయ క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా బద్వేల్ లోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు కేంద్ర పవర్ గ్రిడ్ సంస్థ ఆధ్వర్యంలో వారికి పౌష్టికాహారం అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గం లో 150 మందికి అందించడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ జోష్ణ, క్షయ వ్యాధి పర్యవేక్షకులు ఏ నరసింహ ప్రసాద్ బ్రహ్మారెడ్డి ఎస్ టి ఎస్ భారతి %జూఎష్ట్రజ% లక్ష్మీదేవి, రక్త పరీక్షానిపుణులు వెంగళరావు పాల్గొన్నారు.

## తెదేపా భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

నరసాపురం, నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం బుధవారం పట్టణంలోని 30వ బూత్ పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొని చంద్రబాబునాయుడు భవిష్యత్తుకు గ్యారంటీ పథకంలో భాగంగా రైతులు, మహిళలు, విద్యార్థులకు, యువతకు అమలు చేయనున్న పథకాలను ప్రజలకు వివరించి భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను అందజేశారు. ఈకార్యక్రమంలో తెదేపా రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, యూనిట్ ఇంచార్జ్ షేక్ హుస్సేన్, బూత్ కన్వీనర్ కోసూరి త్రినాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 30, నవంబరు 2023

# ఓటును అమ్ముకోవద్దు

'ఛూ నీయమ్మ దరిద్రపు రోడ్డు, ఇంత అద్దుమానపు రోడ్డు యాడ సూళ్ళేదు' ప్రయాణ అగచాట్లలో ఆ రోడ్డును తిట్టుకోవటం రోడ్డు దాటాక మరిచిపోటం ఆ ఊరోళ్లకు మామూలే.. విడివిడిపోచలు ఆ ఊరి పశువులకు రోజూ గడ్డి మోపులవుతుంటాయి కానీ.. మనుషులను ఒక్కటి కానివ్వని కొన్ని పరిస్థితులున్నాయ్ ఆ ఊళ్ళో.. రకరకాల పార్టీలు, కులాలు, సామాజిక స్థితులు బాధితులందరినీ ఒక్కటి కానివ్వటం లేదు.. అందుకని ఎవరికివారు విడివిడిగా వాపోవటమే జరుగుతోంది'రోడ్డు బాగు చెయ్యమని ధర్నా చేద్దాం'.. అని ఒకసారి అనుకున్నారు కానీ ఊరి నుంచి టవునుకుపోయేటోళు టవును నుంచి ఊళ్ళోకి వచ్చేటోళ్లు అంతా తమ ఊరివాళ్ళు చుట్టుపక్కల ఊళ్ళ వాళ్ళు, పాలోళ్ళు కనుక తమ వాళ్ల రాకపోకలను అడ్డుకొని అంతరాయం కల్పించడం ధర్మం కాదని ఆ ప్రయత్నం విరమించుకున్నారు..'ఓట్లను బహిష్కరిద్దాం.. కలెట్టర్ దిగొస్తడు రోడ్డు సౌలత్ అదే వొస్తది అని సర్పంచ్ ఎన్నికల నుంచి ఎంపిటిసి, జెడ్పిటిసి, ఎంఎల్ఎ, ఎంపి ఎన్నికలకు ముందు తీర్మానించుకుంటారు. కానీ తీరా పోలింగ్ తేదీ దగ్గర పడేసరికి ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు, వాళ్లనోళ్లను కరెన్సీ నోట్లతో కట్టి పడేస్తారు.. పార్టీలు, కులాలు అందుకు ఊతమిస్తుంటాయి.. 'ఊరు ఇంకెంత దూరం ఉంటుంది'.. చూపు ఆనినంతమేరా అధ్వాన్నంగా కనపడుతున్న మట్టి రోడ్డును చూస్తూ అడిగాడు ఎంఎల్ఎ అభ్యర్థి రామిరెడ్డి.. ఇంగో మూడు కిలోమీటర్లుంటది సార్ అన్నాడు అతని పార్టీ నాయకుడు.. ఊళ్ళో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు కార్లు, ప్రచార రథం మంది మార్బలంతో వచ్చాడు రామిరెడ్డి ఎన్నికల ప్రచార బృందాన్ని స్వాగతించి ఊళ్ళోకి తీసుకుపోయేందుకు అక్కడికి మోటార్ సైకిళ్లతో చేరుకున్నారు గ్రామ, మండల పార్టీ శ్రేణులు.. 'రోడ్డు అసలేం బాలేదు సార్, గోతులతో కంకరతేలి ఉంది కొన్నిచోట్ల బురదగుంటలు కూడా ఉన్నాయ్ టైర్లు దిగబడే ప్రమాదం ఉంది' అని చెప్పాడు డ్రైవర్.. 'మోటార్ సైకిళ్లమీద ఎలాగో వెల్దాం సార్ ఊళ్ళో మొత్తం పదివేల దాకా ఓట్లున్నాయ్' అని పార్టీ నాయకుడు చెబుతుండటంతో.. కారు దిగి మోటార్ సైకిల్ ఎక్కాడు.. ఎంత తప్పిద్దాం అనుకున్నా టైర్లు ఒకటికాకపోతే మరో గుంటలో పడుతూ లేస్తుండటంతో టూ వీలర్ గంతులేస్తోంది.. ఎంఎల్ఎ అభ్యర్థి సహా ప్రచార బృంద నడుములు హూనమవుతున్నాయి..ఇళ్ళల్లో ఏడెనిమిదింటికల్లా మలిగిపోయే మాటలు గత నాలుగైదురోజులుగా బుడ్డి దీపాలతో పాటు వెలుగుతున్నాయ్.. 'ఏ రేత్తిరైనా అత్తం.. పెనగడ దెగ్గరికి ఏసి ఉంచండి గొళ్లెం సప్పుడు జేయంగనే తలుపుదీయండి'.. నులకమంచాల్లో, ఈత సాపల్లో పండుకున్నోళ్ల చెవుల్లో కోడి పుంజులు కొక్కొరోకో అనే దాక ఈ మాటలే వినపడుతున్నాయ్..'అచ్చినారక్కా.. బర్రెకు మేతవేస్తున్న ఈరమ్మ చెవిలో గుసగుసగా అడిగింది పక్కింటి చుక్కమ్మ.. 'రామరామ యాడిదమ్మా మీ బావ నేను ఎదురుసూసి ఎదురుసూసి యాసారినం ఇగరాలె అగరాలె' అంది ఈరమ్మ అంతే గుసగుసగా..'కొంటెకారు గుంపులుగుంపులుగా బజాట్లె అటిటు సారీలు దోల్తాంటే ఇయ్యాలనన్నా రావచ్చును అనుకుంటిమి రోజు దెగ్గెరబడతంటె ఇగెప్పుడంటఅచ్చేడిది'%ా% తన అసహనం వ్యక్తం చేసింది చుక్కమ్మ.. 'ఇగనన్న అస్తరో మాటలతోనే సరిపుచ్చుతరో'.. కుడితి పోస్తూ అంది ఈరమ్మ.. 'రాకుంటె మనం బోవుడు లేదు ఏసుడు లేదు అయినా ఈళ్ల ఇంట్లెకెల్లిచ్చేటియా ఏంది'.. అంది చుక్కమ్మ మూతితిప్పుతూ.. 'అగో సూడు పొద్దంత ఆళ్ళొచ్చి అతికిచ్చి ఈల్లొచ్చి అతికిచ్చి తలుపులు నామరూపాల్లేకుండైనయ్'.. అంది ఈరమ్మ డోర్ పోస్టర్లు పాంప్లేట్ల వైపుచూపిస్తూ..'అటు రెడ్డేనాయ్ ఇటూ రెడ్డేనాయ్ ఈపాలి టగ్గాపోర్ ఉంటది పంచుడు సుత అట్టనే ఉంటది మునపటికన్నా ఎక్కువుంటది అని బగ్గ పెచారమాయె మాటలైతె మస్తుగ ఇనబడతన్నయ్ గానీ ఎవళస్తనేలేరు'.. రావి చెట్టు ముచ్చట్లలో ఈ ఆరోపణలే చోటు చేసుకుంటున్నాయ్.. ఆ రాత్రి పెంపుడు కుక్క భౌ మనగానే గబాల్న వెళ్లి తలుపు తీశాడు ఓదేలు.. అంత చీకట్లో వచ్చిందెవరెవరో గుర్తుపట్టాడు.. కుక్క మొరుగుతూనే ఉంది.. దాన్ని బయటకు వెళ్లగొట్టి పెనగడ వేసి వస్తుండగా 'గబుక్కున రా అన్నా.. తలుపేయ్ తలుపేయ్ వాళ్లీళ్లు సూడగాల' అన్నాడు వచ్చిన వాళ్లలో ఒకతను.. 'మొత్తం ఎన్నున్నయ్ మీ ఇంట్లె' అని అడుగుతూ తన చేతిలోని లిస్టు చూసేపనిలో నిమగ్నమయ్యాడు ఇంకో అతను..' ఓదేలు ఇగ ఇసుంటరా' అని పిలిచాడు వాళ్లతో వచ్చిన ఖద్దరు చొక్కా పెద్దమనిషి.. దేవుడి ఫోటో ముందుకు పిలిచి 'ఇగో ఒకో ఓటుకు ఇంత' అని మొత్తం చేతులో పెట్టి..' ఒక్క ఓటు సుత బీరుబోగూడది.. మొత్తానికిమొత్తం పడాల టవున్లో కాలేజీ సదువుతన్న మీ పిలగాడ్ని గూడ పిలిపిచ్చాలా' అన్నాడు.. 'దేవుడి సమచ్చంలో డబ్బు ముట్టజెపుతన్నవ్ మాటదప్పుతనా, అంత బుద్ధితక్కువోడ్ని గానులే' అన్నాడు ఓదేలు డబ్బు జేబులో పెట్టుకుంటూ.. 'సరె పోయొస్తం చెల్లెమ్మా చెప్పింది మరవకుండ్రి' అంటూ వొచ్చినోళు పెనగడ దీసుకోని బయటకు పోతుంటే మళ్లీ మొరుగుతూ ఇంట్లోకొచ్చింది కుక్క.. 'మొత్తం రొండొందల యాబయ్ ఉన్నయే'%ా% అని ఓదేలు అంటుంటె 'ఓటుకు ఎంతిచ్చినట్టు' అని అడిగింది ఈరమ్మ..' ఏముంది మనింట్లె అయిదు ఓట్లున్నయ్ అంటే ఓటుకు యాబయ్' ఇచ్చినట్టు అని అన్నాడు..మరుసటి రాత్రి మళ్లీ కుక్క మొరిగేసరికి లేచి వెళ్లి తలుపు తీశాడు.. 'బావా ఇగో మీ ఇంట్లె అయిదుఓట్లకు అయిదు అరవయ్‌ల సొప్పున మూడొందలు' అని మరొక బృందం ఇవ్వబోతుంటె.. 'ఏయ్ మాకు దబ్బొద్దు ఏమొద్దు.. మేము ఓటమ్ముకునేటోళ్లం గాదు' అని తిరస్కరించాడు .. 'అరే అట్లెందుకు అనుకుంటవు ఏదో నా సంతోషానికిస్తన్న..రెడ్డిగారు ఇచ్చిరమ్మని నన్నుతోలిండు.. ఇగబట్టు నువ్వు తీస్కోలేదని తెలిస్తే మల్ల నాకు మాటొత్తది' అంటూ బలవంతంగా ఓదేలు చేతి లాగి అరచేతిలో పెట్టే ప్రయత్నం చేసినా ససేమిరా వినలేదు.. 'మీరు బలవంతంగా పెట్టిపోతె ఊరి గుళ్లె కానుకేత్త మీపేర్న' అన్నాడు ఓదేలు.. ఓదేలు ఓట్లు తమకు పడేవి కావని తెలుసు అయినా తమవంతుగా ప్రయత్నం చేసి కమిట్మెంట్ పొందాలని వొచ్చారు వాళ్లు ప్రయత్నం ఫలించకపోవటంతో ఆశలు ఒదులుకొని మరో ఇంటివైపు నడిచారు 'మల్లోపాలి ఆలోచించుకో బావా' అంటూ .. 'యాదయ్య ఎంకా రెడ్డి కాడ గూడా తీస్కున్నడంట పైసల్' ఇంకా ఇద్దరు ముగ్గురు ఎవరెవరు అట్లా ఇద్దరివద్దా తీసుకున్నారో క్షణాల్లో ఊరంతా పాకిపోయింది..

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును


# ఫాసిజంకు వ్యతిరేకంగా పౌర సమాజం పిలుపు ఫలవంతమవుతుందా?

ప్రచారం ముగిసింది రేపు తెలంగాణలో ఎన్నికలు, ప్రజలు ఆలోచించి ఓటు వేయాల్సిన అవసరం, స్పష్టత కలిగి ఓటు వేయాలి, విజ్ఞత కలిగి ఓటు వేయాలి. తెలంగాణలో ఇండియా కూటమి దెబ్బతీసేందుకు బీజేపీ, బిఆర్ఎస్ కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నాయి. తమకు అనుకూలంగా మలుచుకునేందుకు భారీ పన్నాగం వ్యూహ రచనలు చేస్తున్నారు. ఆగస్టు నెల వరకు తిరుగులేని పార్టీగా ఉన్న బిఆర్ఎస్ చివరి మూడు నెలల్లో పూర్తిగా వెనుకబడి పోయింది. అంచనాలకు మించి కాంగ్రెస్ గ్రాఫ్ గత నెల నుండి పెరిగింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ దూకుడిని నిలువరించడానికి బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు విఫలమైనాయి. 2023 మధ్యకాలం వరకు దూకుడుగా దూసుకుపోతున్న భారతీయ జనతా పార్టీ గత రెండు నెలల్లో అకస్మాత్తుగా నెమ్మదించింది మరియు ఇప్పుడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీకి మూడవ స్థానానికి చేరుకోవడంతో పూర్తి అసంతృప్తి చెందిందని చర్చ జరుగుతోంది. పదం. దేశానికి పెను ప్రమాదంగా, రాష్ట్రానికి చీడగా ఉన్న బిజెపి ని, బిఆర్ఎస్ ని ఓడించాలని వామపక్ష, బహుజన, అభ్యుదయ సంఘాలు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణలోని చాల ప్రాంతాలలో ప్రచారం చేశారు. మోడీ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనలో రైతాంగ సంక్షోభం పెరిగి ప్రతి 20 నిమిషాలకు ఒక రైతు దేశంలో ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. కార్పొరేట్ మోడీ స్నేహితులకు లాభం చేకూర్చేందుకు కార్మికుల హక్కుల అన్నింటిని తొలగిస్తూ బానిసలుగా మార్చేందుకు 44 కార్మిక చట్టాలు రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చారు. రైతులు సంక్షోభం నుంచి బయటపడేందుకు రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలి, ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం 26000 తగ్గకుండా నిర్ణయించి చెల్లించాలి. రాష్ట్రంలో 27 శాతం వ్యవసాయ భూమిలో కౌలు రైతులు పనిచేస్తున్నారని, కేసీఆర్ ప్రభుత్వం కనీసం గుర్తింపు కార్డులు కూడా మంజూరు చేయలేదు బ్యాంకు రుణాలు అందక కౌలు రైతులు దళారీల చేతిలో బందీలుగా మారి అప్పులపాలై ఆత్మహత్య చేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో పంటలు పండించేందుకు కష్టపడే రైతాంగానికి, కౌలు రైతులకు బేషరతుగా రుణాలు అందించాలి, పండించిన పంటలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టి కార్మికుల ప్రాణాలు కాపాడాలి, అన్ని పరిశ్రమల్లో పీఎఫ్ ఈఎస్ఐ కార్మిక చట్టాలను అమలు చేయాలని అమలు చేయని యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. దేశంలో యుక్త వయసు ఉన్న యువకులలో నిరుద్యోగం 38 శాతానికి పెరిగిపోయింది, తక్షణం ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 18 లక్షల పోస్టులను నిరుద్యోగులతో భర్తీ చేయాలి. కాంగ్రెస్ దూకుడును నిలువరించడానికి కేంద్ర నాయకత్వం మరింత కృషి చేస్తోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి జి. వివేక్ ఇటీవలి వరకు బిజెపిలో ఉన్నారు ఎన్నికల ప్రచారం మధ్యలో నవంబర్ 1 న కాంగ్రెస్‌లోకి మారారు. వివేక్ గత నెలలో బిజెపి విడిచిపెట్టే వరకు బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ అధిపతిగా ఉన్నారు. బహుశా చాలా మంది మాదిరిగానే అతను కూడా కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం పెరగడం చూశాడు. వివేక్ హైదరాబాద్ నుండి విభిన్న పారిశ్రామిక సామ్రాజ్యాన్ని నడుపుతున్న కుటుంబం నుంచి వచ్చారు అతని ఆర్థిక మద్దతుతో బిజెపి లాభపడింది. అయితే, ఆయన కాంగ్రెస్‌లో చేరిన కొద్ది వారాల్లోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ యాక్టివేట్ అయింది గత వారం ఆయన కుటుంబ వ్యాపారాలపై గురి పెట్టారు. మంచి వనరులు ఉన్న రాజకీయ పార్టీలు ఓటర్లను నగదుతో ఆకర్షిస్తున్నాయని ప్రచారం జరుగుతున్న చివరి వారంలో కాంగ్రెస్ ఆర్థిక పరిస్థితి ఉక్కిరిబిక్కిరి చేయడానికి ఇది స్పష్టమైన ప్రయత్నంగా పరిగణించబడుతుంది. కాంగ్రెస్ డబ్బు సంచులను లక్ష్యంగా చేసుకోవడం బీఆర్ఎస్‌కు స్పష్టమైన ప్రయోజనం చేకూర్చినట్లుగా కనిపిస్తుంది అని ప్రజలు భావిస్తున్నారు. కాంగ్రెస్‌కు విస్తృతంగా లభించిన మద్దతు ఇతర పార్టీలను, ముఖ్యంగా బీజేపీని ఉలిక్కిపడేలా చేసింది. కాంగ్రెస్ చాలా బాగా రాణించి, సగం మార్కుకు చేరువైతే జాతీయ స్థాయిలో దాని ప్రభావం ఉండవచ్చని సీనియర్ బిజెపి నాయకులు అంగీకరించారు. కాంగ్రెస్ జోరును ఎలాగైనా ఆపడం బీజేపీ శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు అనుకూలంగా సెంటిమెంట్ ప్రస్ఫుటంగా ఉంది, గ్రామీణ ప్రాంతాలలో బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల నుండి లబ్ధి పొందుతున్నామని ఒప్పుకున్నప్పటికీ కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని పెద్ద సంఖ్యలో ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. చంద్రశేఖర్ రావు. బీజేపీ కేంద్ర నాయకత్వం బహుశా ఈ సెంటిమెంట్‌ను ముందుగానే పసిగట్టి ఉండవచ్చు. ఎన్నికలకు కొద్ది నెలల ముందు కేంద్ర నాయకత్వం బండి సంజయ్ స్థానంలో కిషన్ రెడ్డిని ఎంపిక చేయడంతో రాష్ట్ర పార్టీ కార్యకర్తలు అయోమయంలో వద్దారని గత సంవత్సరం బీజేపీలో చేరిన నాయకులు వాపోతున్నారు. కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన అవినీతి కేసుల చుట్టూ స్థానిక బిజెపి నాయకత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని భావించింది, అయితే బిజెపి కేంద్ర నాయకత్వం నుంచి దీనికి స్పందన లభించ లేదు. ఢిల్లీ లిక్కర్ ఎక్సైజ్ కేసులో కేసీఆర్ కుమార్తె కవితను ఈడీ అరెస్ట్ చేయాలని స్థానిక బీజేపీ నాయకత్వం కోరింది, కానీ కేంద్రం కూడా ఒప్పుకోలేదు. ఇదంతా బీజేపీ క్యాడర్‌లో తీవ్ర గందరగోళాన్ని సృష్టించింది. కాంగ్రెస్ ను మరింత ఇరకాటంలో పెట్టడానికి నేషనల్ హెరాల్డ్ కేసులో దాదాపు 750 కోట్లు ఆస్తులను జప్తు చేసింది.రైతులు, మహిళలు, పేదలకు పెద్దఎత్తున సంక్షేమం అందించిన నేపథ్యంలో తమ పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేసినా వాస్తవానికి నిరుద్యోగం, మౌలిక సదుపాయాల కల్పన, పట్టణాభివృద్ధిలో పూర్తిగా విఫలమైంది. డబుల్ బెడ్ రూమ్లు, బోధనలేని బోధనాసుపత్రులు, అవినీతి, కట్టిన ఒకే ఒక్క ప్రాజెక్టు నిరుపయోగం కావడం, డ్యామ్ నిర్వాసితులకు ఇంతవరకు న్యాయం చేయకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ప్రజలు ఉన్నారు. ధనిక రాష్ట్రము నేడు పేద రాష్ట్రంగా రూపాంతరం చెందింది. లోక్‌సభ ఎన్నికలలో తమ మద్దతును పొందేందుకు వీలుగా ప్రాంతీయ పార్టీలతో కొంత స్థాయి అవగాహన ఏర్పరుచుకోవాలని దక్షిణ భారతదేశంలో చాలా ప్రాంతాలలో బిజెపి వ్యూహంగా రానున్న ఆరు నెలలుగా కనిపిస్తుంది. వాస్తవానికి, ఇది యొక్క సృజనాత్మక దుర్వినియోగం దక్షిణ భారతదేశంలో ప్రాంతీయ పార్టీలతో అటువంటి అవగాహనను పెంపొందించడంలో చాలా భాగం.తెలంగాణలో కాంగ్రెస్ ను ఉక్కిరిబిక్కిరి చేయడానికి బిఆర్ఎస్‌ను ఎనేబుల్ చేయడానికి బిజెపి చివరి నిమిషంలో ఎందుకు ప్రయత్నం చేస్తుందో కూడా ప్రజలు గమనిస్తున్నారు. 70 సీట్ల మార్కును చేరుకోవడానికి కాంగ్రెస్‌కు సులభమని వ్యూహకర్తలు అంటున్నారు. రాజకీయ కార్యకర్త మరియు మాజీ పిసెఫాలజిస్ట్ యోగేంద్ర యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌కు అనుకూలంగా కేవలం అల మాత్రమే కాదు, తుఫాను కూడా రాబోతున్నది. ఈ సంవత్సరం మొదట్లో కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ అంచనాలకు వ్యతిరేకంగా పౌర సమాజ సంస్థలను ఏకం చేసి ఎద్దెల కర్ణాటక ఏర్పాటు చేసి కాంగ్రెస్‌కు పెద్ద ఆధిక్యాన్ని అందించారు. కర్ణాటకలో ఆధిక్యంలోకి రావడానికి సరైనదని నిరూపించబడ్డాడు. తెలంగాణలో మరోసారి రుజువైతే కేంద్ర బీజేపీ లెక్కలు చాలా వరకు బెడిసి కొట్టవచ్చు.

డా. యం. సురేష్ బాబు,
అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక.

# పర్యావరణ స్పృహ లేకపోతే మనుగడే ప్రమాదం

ప్రపంచం కోలుకోలేని సంక్షోభపు ఊబిలోకి క్రమంగా కూరుకుపోతోంది. పర్యావరణ విధ్వంసం వల్ల ఆర్థిక సమస్యలు, కరవు, యుద్ధాలు, దేశాంతర ఖండాంతర వలస సమస్యలు, ఆకలి మారణహోమం, రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధాలు, ప్రపంచవ్యాప్తంగా ఫాసిజం, ఫాసిస్టు ధోరణలతో కూడిన నియంతృత్వ రాజకీయ పరిణామాలు పెచ్చరిల్లిపోవడం వంటి సార్వత్రిక సంక్షోభాలతో ప్రపంచం అతలాకుతలమవుతున్నది. ఈ నేపథ్యంలో వాతావరణ మార్పుపై సభ్య దేశాల మహాసభ (కాప్ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్) ఈ ఏడాది నవంబర్ 30 నుంచి డిసెంబర్ 12 దాకా దుబాయ్‌లో జరగనున్నది. ఐక్యరాజ్యసమితి ఫ్రేమ్?వర్క్ ఒప్పందం కోసం ఈ సమావేశం (కాప్-28) జరుగుతున్నది. సామాజికార్థిక-పర్యావరణ సంక్షోభంలో కూరుకుపోయిన ప్రపంచాన్ని పరిరక్షించేందుకు వాతావరణ మార్పును కర్తగా చేసి ప్రతి ఏడూ ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో పరిష్కారాలు వెతుకుతున్న తంతు ఇది. వాతావరణ మార్పును నివారించడంలో ఈ తంతు వల్ల ఒరిగిందేమీ లేదన్న పచ్చి నిజాన్ని గత కొంతకాలంగా పరంపరగా వెలువడుతున్న నివేదికలు, అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. ధనిక దేశాల స్వార్థపూరిత కుట్రలు, పేద దేశాల నిస్సహాయత, కొత్త సామ్రాజ్యవాద దేశమైన చైనా తదితర వర్ధమాన దేశాల పాలకవర్గాల వికలబుద్ధి కారణంగా కాప్ సదస్సు లక్ష్యాలు కుదేలవుతున్నాయి. అయినప్పటికీ, అంతర్జాతీయ సమాజంలో పర్యావరణ పరిష్కారాల తక్షణ అవసరంపై అవగాహన పెరిగేందుకు ఈ సమావేశాలు దోహదం చేశాయి. పర్యవసానంగా ఆయా దేశాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం




స్థానిక, అంతర్జాతీయ పాలకుల విధానాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు తలెత్తాయి.పాడిందే పాటలా యూఎన్ తాజా నివేదిక సైతం హరిత వాయువుల వెలువరింపుల (జీహెచ్‌జీ) పర్యవసానాల గురించిన హెచ్చరికలను ఎవరూ పట్టించుకోవటం లేదని, ఆ వెలువరింపులపై విధించిన నిషేధాలను ప్రపంచం విస్మరించిందని ఆక్షేపించింది. అందువల్ల వాతావరణ మార్పు మరింత దిగజారిందని ఆ నివేదిక వెల్లడించింది. శీతోష్ణ స్థితి పారిశ్రామికీకరణకు ముందు స్థాయి కన్నా 2 డిగ్రీలు, సాధ్యమైతే 1.5 డిగ్రీలకు మించి పెరగకూడదని 2015 పారిస్ ఒప్పందంలో ఆయా దేశాలు ఇచ్చిన హామీలు, వాగ్దానాలన్నీ వీగిపోయాయని నివేదిక తేల్చిచెప్పింది. 1.5 డిగ్రీల కంటే పెరిగినట్లయితే భూగోళంలో పునరుద్ధరణకు వీలుకాని ఆకస్మిక వాతావరణ మార్పుల కారణంగా మానవ నివాసయోగ్యంకాని పరిస్థితులు నెలకొంటాయని అనేక నివేదికలు హెచ్చరిస్తున్నాయి. పాకిస్థాన్, చైనాలలో విపత్కర వరద బీభత్సాలుబీ అమెరికా, యూరప్‌లలో ఎన్నడూ లేనంత వడగాల్పులుబీ ఆఫ్రికాలో అత్యంత దారుణమైన కరువు పరిస్థితులుబీ ధ్రువాల వద్ద రికార్డు స్థాయిలో మంచు కరగడంబీ భారత్‌లో సగటు వేసవి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగడం వల్ల మలేరియా, డెంగ్యూ, సముద్ర తీరాల్లో గ్యాస్ట్రో ఎంటరైటిస్, పుండ్లు, కలరా, జింకావైరస్, టీబీ వంటి వ్యాధులు పెరగడం వంటి వైపరీత్యాలు పెరుగుతున్నాయి. వాతావరణ మార్పుల కారణంగా వ్యవసాయ దిగుబడులు తీవ్రంగా తగ్గటమేగాక, జీవజాలపు మెటాబాలిజం (జీవప్రక్రియ) బాగా దెబ్బతిని జీవుల అంతర్ధానం వేగవంతమయింది. ప్రజారోగ్యం, ఆరోగ్య రక్షణ వ్యవస్థలు వాతావరణ మార్పుల కారణంగా కుదేలయ్యాయని 'కౌంట్‌డౌన్ ఆన్ హెల్త్ అండ్ క్లైమేట్ చేంజ్' అనే లాన్సెట్ 8వ వార్షిక నివేదిక పేర్కొన్నది. పారిస్ ఒప్పందాన్ని కాలదన్ని పర్యావరణ మార్పుకు ప్రధాన కారణాలైన శిలాజ ఇంధనాల వినియోగాన్ని అభివృద్ధి చెందిన దేశాలు కట్టడి చేయకపోవడం వల్లనే ఇలా జరిగిందని, అది మరింత తీవ్ర పరిణామాలకు దారితీయగలదని లాన్సెట్ నివేదిక హెచ్చరించింది. భూ తాపం కారణంగా మహాసముద్రాలు వేడెక్కి, ప్రపంచ శీతోష్ణస్థితులను క్రమబద్ధం చేసే థర్మోహాలైన్ సర్క్యులేషన్ (టీహెచ్‌సీ)/ అట్లాంటిక్ మెరిడియనల్ ఓవర్‌టర్నింగ్ సర్క్యులేషన్ (ఏఎమ్ఓసీ) ప్రసరణం స్తంభించిపోయే పరిస్థితులు ఏర్పడడంతో తీవ్ర వాతావరణ పరిస్థితులు తలెత్తుతున్నాయి. పర్యవసానంగా రుతువుల్లో మార్పులు చోటుచేసుకోవడంతో వ్యవసాయం దెబ్బతిని, జీవజాలం అంతరించే ముప్పు ఏర్పడింది. 2022 కాప్ తర్వాత వాతావరణ మార్పు వ్యతిరేక పోరాటంలో భాగంగా 'ద్రవ్యోల్బణ తగ్గింపు చట్టం' ద్వారా 369 బిలియన్ డాలర్ల నిధులను శుభ్రమైన శక్తి, మౌలిక సదుపాయాలు, వాతావరణ స్థితిస్థాపక కార్యక్రమానికి కేటాయించారు, ఆస్ట్రేలియా, బ్రెజిల్‌లో అనుకూల వాతావరణ మార్పు కార్యక్రమాలను చేపట్టే లక్ష్యాలున్న ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. గత ఏడాది ఈజిప్ట్‌లో జరిగిన కాప్ 27 సదస్సులో 'నష్ట పరిహార నిధి' ఏర్పాటుకు ఒప్పందం జరిగింది. పారిశ్రామిక ధనిక దేశాల ఉద్గారాల వల్ల ఏర్పడ్డ విధ్వంసకర వాతావరణ మార్పు నష్టాన్ని పూడ్చడంలో భాగంగా వెనుకబడిన వ్యవసాయక దేశాలకు హరిత సాంకేతిక పరిజ్ఞానం, నిధులను అందజేయాలని ప్రతిపాదించారు.

# దూసుకొస్తున్న మిచాంగ్ తుపాను.. పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు

ఢిల్లీ: దక్షిణ అండమాన్ సముద్రం మలక్కా జలసంధిని ఆనుకుని ఏర్పడిన అల్పపీడనం క్రమంగా వాయుగుండంగా మారుతోందని భారత వాతావరణ శాఖ అధికారులు ఇవాళ తెలిపారు..ఇది పశ్చిమ వాయువ్య దిశలో కదులుతూ.. క్రమంగా ఆగ్నేయ బంగాళాఖాతం వైపు విస్తరిస్తోందని... నవంబర్ 30నాటికి ఇది మరింత బలపడుతుందని అంచనా వేస్తున్నారు. వాయుగుండం రానున్న 48 గంటల్లో నైరుతి, దానిని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతం మీదుగా 'మిచాంగ్' తుపానుగా పరిణామం చెందుతుందని వివరించారు. తుపాను ప్రభావంతో నవంబర్ 29 నుంచి డిసెంబర్ 1 మధ్య దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు.అండమాన్ నికోబర్ దీవుల్లో తేలికపాటి వర్షాలు కురిసే ఛాన్స్ ఉందన్నారు. తుపాను ధాటికి గంటకు 35 - 45 కి.మీ.ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మధ్య బంగాళాఖాతంలో డిసెంబర్ 1న గంటకు 50 కి.మీ - 60 కి.మీ వేగంతో, డిసెంబర్ 2న గంటకు 50-60 కి.మీ నుండి 70 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. మరోవైపు దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడటంతో ఒడిశా ప్రభుత్వం రాష్ట్రంలోని ఏడు తీరప్రాంత జిల్లాలను అప్రమత్తం చేసింది. ప్రభుత్వం ... బాలాసోర్, భద్రక్, కేంద్రపారా, జగత్‌సింగ్‌పూర్, పూరీ, ఖుర్దా, గంజాం జిల్లాల కలెక్టర్‌లకు రాసిన లేఖలోఅప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించింది..

# టన్నెల్ రెస్క్యూలో హైదరాబాదీలు



హైదరాబాద్, నవంబర్ 29, :దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ఎంతో ఆత్రుతగా ఎదురుచూసిన సంఘటన సంతోషాన్నిచ్చింది. ఉత్తరాఖండ్ సిల్ క్యారా టెనల్ లో చిక్కుకున్న 41 మంది కార్మికులను సురక్షితంగా బయటపడ్డారు. ఈ రెస్క్యూ టీం వెనకాల హైదరాబాద్ చెందిన సంస్థ ప్రముఖ పాత్ర ఉంది. ఆ వివరాలు ఏంటో ఇప్పుడు చూద్దాం?దేశంలోని కోట్లాదిమంది ప్రార్థనలను ఆ దేవుడు విన్నట్టున్నాడు. ఉత్తరాఖండ్ సిల్ క్యారా టెన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ సక్సెస్ అయింది. టెన్నెల్ లో చిక్కుకున్న 41 మంది కార్మికులు బయటకు తెచ్చింది రెస్క్యూ టీం. 17 రోజులపాటు నిరంతరంగా జరిగిన ఈ రెస్క్యూ ఆపరేషన్ లో హైదరాబాద్ కు చెందిన ఇంజనీరింగ్ సంస్థ ప్రముఖ పాత్ర పోషించింది. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి మెటల్ ఇంజనీరింగ్ లో ప్రొఫెషనల్. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో టెక్నాలజీని అందిపుచ్చుకొని పొట్టి శ్రీరాములు జిల్లా తడ ప్రాంతంలో శ్రీ సిటీలో తన సంస్థ బోరాలెక్స్ ను సక్సెస్ ఫుల్ గా రన్ చేస్తున్నారు. నవంబర్ 25న డి.ఆర్.డి.ఓ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి నుంచి శ్రీనివాస్ రెడ్డికి ఒక ఫోన్ కాల్ వచ్చింది. ఉత్తరాఖండ్ ప్రమాదానికి సంబంధించి రిస్కీ ఆపరేషన్లు మీ సహాయ సహకారాలు కోరుతున్నామని అని చెప్పారు. వెంటనే శ్రీనివాసరెడ్డి స్పందించి తన సిబ్బందిని మాట్లాడు కేవలం మూడు గంటల్లోనే దానికి అవసరమైన టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చారు. ప్లాస్మా టెక్నాలజీ ద్వారా ఈ ఆపరేషన్ చేయాలని నిర్ధారించుకున్న శ్రీనివాస్ రెడ్డి వెంటనే తన టీం ను సిద్ధం చేశారు.నైపుణ్యం కలిగిన టెక్నీషియన్ కావాలని వెతుకుతున్న శ్రీనివాస్ రెడ్డికి ఇద్దరూ టెక్నీషియన్స్ తో పాటు వారికి గైడ్ చేయడానికి మరొక వ్యక్తిని ఎంచుకున్నారు ఆయనే సంతోష్ కుమార్. నాచారం దగ్గరలోని మల్లాపూర్ లో బిల్డింగ్ మిషన్స్ తయారీలో నైపుణ్యం కలిగిన సంతోష్ కుమార్ తో పాటు ఎలక్ట్రిషన్ నాగరాజు, అజయ్ షా ను తన వెంట తీసుకెళ్లారు. అక్కడ జరిగిన రిస్కు ఆపరేషన్ గురించి మాట్లాడుతూ ఆ దేవుడు ఇలాంటి అవకాశం ఇచ్చాడని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్ణయించుకొని ముందుకు పోయామని చెప్పారు.ఇక ఉత్తరాఖండ్ డ్రెస్ కి ఆపరేషన్ గురించి మాట్లాడుతూ ఎలక్ట్రిషన్ నాగరాజు వెల్డింగ్ ఆపరేటర్ అజేషా తమ ఆనందాన్ని పంచుకున్నారు. తమ జీవితంలో ఇలాంటి సంఘటన ఎదురవుతుందని ఎప్పుడూ అనుకోలేదని మా ప్రాణాలు పణంగా పెట్టి అయినా గాని 41 మంది ప్రాణాలు కాపాడడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అంటున్నారు. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఉత్తరాఖండ్ డ్రెస్ కి ఆపరేషన్ సక్సెస్ అవ్వడంతో దేశ ప్రధానితో పాటు ఎందరో హైదరాబాద్ చెందిన బోరోలెక్స్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ ఎన్నికలపై బెట్టింగ్ లు




హైదరాబాద్, నవంబర్ 29,:లంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ఫలితాలు దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్నాయి.. మంగళవారం సాయంత్రం 5 గంటలకే ప్రచారానికి తెరపడింది.. ఇప్పుడు ప్రలోభాల పర్వం జోరుగా సాగుతున్నట్టు కొన్ని ఘటనలు చూస్తే అర్థమవుతోంది.. గురువారం రోజు పోలింగ్ జరగనుండగా.. డిసెంబర్ 3వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. అయితే, ఎన్నికల ఫలితాలపై తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో జోరుగా బెట్టింగ్‌లు కొనసాగుతున్నాయట.. ఏపీలోని ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో కోట్ల రూపాయలు పందెం కాస్తున్నారట బెట్టింగ్ రాయుళ్లు.. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా? తెలంగాణలో కాంగ్రెస్ బోణీ కొడుతుందా? బీజేపీకి వచ్చే స్థానాలు ఎన్ని? ఇలా పందెం కాస్తున్నారట.ఏ సీజన్ అయినా క్యాష్ చేసుకునే బెట్టింగ్ రాయుళ్లు.. ఇప్పుడు తెలంగాణ ఎన్నికలపై పడ్డారు.. బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొడుతుందా? కాంగ్రెస్ తెలంగాణ వచ్చిన తర్వాత బోణీ కొడుతుందా? అంటూ భారీగా పందెం కాస్తున్నారట.. మరోవైపు, కామారెడ్డిలో గెలిచేది కేసీఆరా? లేదా రేవంత్ రెడ్డియా? గజ్వేల్‌లో విజయం కేసీఆర్‌ని వరిస్తుందా? ఈటల వైపు జనం మొగ్గుచూపుతారా? కొడంగల్‌లో రేవంత్ పరిస్థితి ఏంటి? నల్గొండలో కోమటి రెడ్డి బ్రదర్స్ విజయం సాధిస్తారా? కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు మెజార్టీ ఎంత ఉండొచ్చు? ఇలా అనేక రకాలుగా బెట్టింగ్‌లు వేస్తున్నారట.. ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనే విషయంతో పాటు.. టాప్ లీడర్ల గెలుపు, ఓటమిలపై కూడా అభ్యర్థుల వారీగా ఒకటికి మూడు రెట్లు ఇస్తాం.. ఒకటికి రెట్టింపు ఇస్తామంటూ పందెం కాస్తున్నారట బెట్టింగ్ రాయుళ్లు.

# పాడే కౌశిక్ రెడ్డిపై కేసు



హైదరాబాద్, నవంబర్ 29, :జూరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగింపు రోజైన మంగళవారం కౌశిక్ రెడ్డి చేసిన భావోద్వేగ వ్యాఖ్యలపై కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కమలాపూర్ ఎంపీడీవో ఫిర్యాదు మేరకు.. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారంటూ ఆయనపై కమలాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) విచారణకు ఆదేశించింది. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై విచారణ జరిపి.. నివేదిక ఇవ్వాలని హుజూరాబాద్ ఎన్నికల అధికారులను ఈసీ ఆదేశించింది. మంగళవారం జరిగిన ప్రచారంలో కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. 'మీకు దండం పెడతా.. ఒక్క ఛాన్స్ ఇవ్వండి. నేను చేయాల్సిన ప్రచారం చేశా.. ఇక సాదుకుంటరో, సంపుకుంటరో మీ ఇష్టం. ఓట్లేసి గెలిపిస్తే నాలుగో తారీఖున నేను విజయయాత్ర వస్తా.. లేకపోతే నా శవయాత్రకు మీరు రండి. నేను ఏ యాత్ర చేయాలో మీరే నిర్ణయించుకోండి' అంటూ ఓటర్లను అభ్యర్థించారు.

# పోలింగ్ కు సర్వం సిద్ధం..

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్-భవేష్ మిశ్రా
## జిల్లా వ్యాప్తంగా 317 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
## ఫ్రీ, ఫేర్, ట్రాన్స్పరెంట్ పోలింగ్ లక్ష్యం
## ప్రజలు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కు వినియోగించు కోవాలి

భూపాలపల్లి : నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా కోరారు. సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 30వ తేదీన జరగబోయే సాధారణ అసెంబ్లీ ఎన్నికల కోసం భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 8మండలాల లో 317 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు..అందులో 93 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను,17 మావోయిస్ట ప్రభావిత ప్రాంత పోలింగ్ కేంద్రాలుగా గుర్తించమన్నారు. మొత్తం భూపాలపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా 273633 ఓటర్లు ఉండగా అందులో మహిళా ఓటర్లు 137743మంది పురుష ఓటర్లు135884మంది తర్డ్ జెండర్ ఓటర్లు6గురు సర్వీస్ ఓటర్లు 170మంది ఎన్.ఆర్.ఐ ఓటర్ల 8 మంది ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామమన్నారు. 205 పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరుగుతుందని105 పోలింగ్ కేంద్రాలలో సీ.సీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. వృద్ధులు ,వికలాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్ ను, ఆటోను ఏర్పాటు చేశామన్నారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక వసతులు అన్నింటినీ కల్పించామని తెలిపారు. ఇప్పటికే ఓటు ఫర్ హోమ్ ద్వారా ఫాం 12 డి అప్లై చేసుకొని 137 మంది నడవలేని వారు ఇంటి వద్ద నుండి ఓటు వేయడానికి దరఖాస్తు చేసుకోగా అందులో125 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రాలలో 200 నుండి 14వందల మంది వరకు ఓటర్లు ఉన్నారన్నారనీ 30వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని సాయంత్రం నాలుగు గంటల తర్వాత పోలింగ్ కేంద్రాలలోపల ఓటర్లకు టోకెన్లు పంపిణీ చేసి వారి ఓటు హక్కు వినియోగించుకునేలా చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 25 తేదీ వరకు 97.64శాతం ఓటరు స్లిప్ లను పంపిణి చేయడం జరిగిందని..భూపాలపల్లి నియోజకవర్గంలో ఇంకా ఎవరైనా ఓటర్లకు సమస్యలు ఉంటే 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తమ సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు.

అక్టోబర్ 30వ తేదీ వరకు అప్లై చేసుకున్న 3500 మంది ఓటరు కార్డులు అందించడం జరుగుతుందని ఈ సారి భూపాలపల్లి లో పని చేస్తు ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ పంపిణి చేయగా ఈ రోజు వరకు 2095 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, 170 మంది డిఫెన్స్ ఉద్యోగులకు ఓటు హక్కును కల్పించాం అన్నారు. 2018 తో పోలిస్తే ఈ ఎన్నికలలో 20వేల మంది కొత్తగా తమ ఓటు హక్కును వినియోగించుకుని ఉన్నారని అన్నారు.

2018 సంవత్సరంలో భూపాలపల్లి నియోజక వర్గంలో 82 శాతం పోలింగ్ నమోదైందనీ కానీ ఇప్పుడు అది ఎక్కువ కాబోతుందన్నారు. 25 వేల నుండి 30 వేల. వరకు తప్పుడు ఓట్లు తొలగించడం జరిగిందని తెలిపారు.

ఈసారి 24 మంది అభ్యర్థులు పోటీలో ఉండడం వల్ల పోలింగ్ కేంద్రాలలో రెండు బి.యు లు ఎర్పాటు చేశాం అన్నారు. ఓటర్లు తాము ఓటు వేసిన తర్వాత వీవీ ప్యాట్ లో తాము ఏ అభ్యర్థికి ఓటు వేశారో చూసుకోవచ్చు అన్నారు. ఓటర్లు ఓటరు స్లీప్ తో పాటు ఓటరుకార్డు లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్డు ద్వారా ఓటు వేయవచ్చునని పోలింగ్ స్టేషన్ లోకి 100 మీటర్ల దూరం వరకు సెల్ ఫోన్ కు అనుమతి లేదన్నారు.

భారీ సంఖ్యలో ఓటర్లు తమఓటు హక్కు వినియోగించు కోవాలనీ నియోజవర్గంలోని ఓటర్లు ఫ్రీ,ఫేర్, ట్రాన్స్పరెంట్ గా ఓటు హక్కు వినియోగించు కోవాలఅన్నారు.

ఎన్నికల ప్రచారం ముగిసిన నేపథ్యంలో అన్ని మండలాలలో తహసిల్దార్ ల ద్వార పరిశీలన జరుగుతుందని నియోజక వర్గం వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉందనీ ఎలాంటి సభలు సమావేశాలు నిర్వహించుకోవదానికి అనుమతి లేదన్నారు.

నియోజవర్గంలోని ప్రజలను ఎలాంటి ప్రలోభాలకు గురి చేసిన ,ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగిన సి విజిల్ మొబైల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయువచ్చని తెలిపారు.ప్రజలు 50వేల కంటే ఎక్కువ డబ్బు తమ వద్ద ఉంటే వాటికి సంబందించిన ఆధారాలు ఉంచుకోవాలనీ నియోజవర్గం వ్యాప్తంగా బబబి టీమ్స్ లబబి టీమ్స్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు.


ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది 3 రకాలుగా ఉంటారనీ 317 పోలింగ్ స్టేషన్ లలో 1520 మంది సిబ్బంది పాల్గొంటారని వారితో పాటు 1200 మంది పోలిస్ సిబ్బంది 1000 మంది ఇతర సిబ్బంది,మొత్తం 4000 మంది సిబ్బంది ఎన్నికల విధులలో పాల్గొంటారని తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి 32 లక్షలు డబ్బు సీజ్ చేయటం జరిగిందనీ తెలిపారు.


నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373



జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373








కావలెను
స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315



SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com








SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును

| సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును | మీ డిపాజిట్ లభించే వడ్డీ |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువకు, పెళ్ళికోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్: 9133312134





# సోషల్ మీడియాలో ఖర్చు బారెడు...




హైదరాబాద్, నవంబర్29, :వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్.. జనాలకు ఇదొక నిత్య వ్యవహారం. కానీ, రాజకీయ పార్టీలకు, నేతలకు మాత్రం అవసరాన్ని బట్టి వాడకంగా మారింది. ప్రత్యేకించి ఎన్నికల సమయంలో ఇది వాళ్లకు అత్యంత ప్రాధాన్యమిచ్చే అంశం. 2014 నుంచి సోషల్ మీడియా వినియోగం పెరుగుతూ వస్తోంది. 2018లో ఎన్నికల్లో కీలకపాత్ర పోషించింది. తాజాగా కూడా సోషల్ మీడియా ప్రచారం అభ్యర్థుల గెలుపోటముల్లో కీలకంగా మారింది. త్వరగతిన ప్రజలకు చేరాలంటే సోషల్ మీడియాను మించిన వేగవంతమైన వేదిక వాళ్లకు మరొకటి కనిపించడం లేదు మరి. అందుకే.. అన్ని మాధ్యమాల్లో ఈసారి ఎన్నడూ లేనంతంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమరానికి ఊపు తెచ్చింది సోషల్ మీడియా. దీంతో అన్ని పార్టీలతోపాటు అభ్యర్థులు కూడా సోషల్ మీడియా కోసం భారీగా ఖర్చు చేశారు.సోషల్ మీడియా ప్రచారంలో నేతల ఊకదంపుడు ఉపన్యాసాలుంటేనే సరిపోదు. జనంలోకి దూసుకెళ్లే స్థాయిలోనే కంటెంట్‌లో దమ్ముండాలి. అయితే ఇక్కడ నేతల డిజిటల్ క్యాంపెయినింగ్‌పైనా ఎన్నికల సంఘం నజర్ ఉంటుంది. అభ్యర్థుల ఖర్చు పరిమితి రూ.40 లక్షలు దాటకూడదని ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ఉన్నాయి. కాబట్టి తమ ప్రచార ఖర్చులన్నింటిలోనే సోషల్ మీడియా నిర్వహణ కూడా ఉండేలా చూసుకోవాలి. వ్యక్తిగత ఖాతాల నిర్వహణ.. వాటి కోసం ఎంత మంది పని చేస్తున్నారు.. వాళ్ల జీతభత్యాలు, ఇతర ఖర్చుల వివరాలు.. నేతల ప్రసంగాల్లో ఈసీ కోడ్ ఉల్లంఘనలు ఏవైనా ఉన్నాయా?.. నిశిత పరిశీలన ఉండాలి. అదే.. ఎన్నికల నిబంధనల్లో ఎక్కడా పార్టీల ఖర్చు పరిమితిపై ఆంక్షలు లేవు. దీంతో నేతల పేర్ల ప్రస్తావన తేకుండా.. పార్టీలను గెలిపించాలంటూ ప్రధానంగా సోషల్ మీడియా ప్రచారం ఉవ్వెత్తున సాగింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి 29 ఏళ్ల లోపు ఓటర్లు 72 లక్షల మంది ఉన్నట్లు ఎన్నికల సంఘం గణాంకాలు చెబుతున్నాయి. దాదాపు 10 లక్షల మంది 18?19 వయసులో(కొత్త ఓటర్లు) ఉన్నవాళ్లు ఉన్నారు. ఇక 30పైబడిన వాళ్లలోనూ సామాజిక మాధ్యమాలలో టైంపాస్ బాపతు ఎక్కువే ఉన్నారు. వీళ్లను ఆకట్టుకునే ప్రయత్నంలో భాగంగానే.. ఇలాంటి పేజీలను పొలిటికల్ పార్టీలు తమ ఆధీనంలోకి తీసుకుని ఉంటాయనేది స్పష్టంగా తెలుస్తోంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ అత్యధికంగా రూ.10.7 కోట్లు ఖర్చు చేసింది. ప్రభుత్వ పథకాలు, రామక్క, బలగం సినిమా నటులు, సోషల్ మీడియా మెంటర్లు, యూట్యూబర్లు, వైవిలేజ్‌షో, పెయిడ్ ఇంటర్వ్యూలు ఇలా అన్నీ కలిపి వందలాది ప్రకటనలను బీఆర్ఎస్ సోషల్ మీడియా బేస్‌గా డంప్ చేసింది. కేవలం 26 రోజుల్లోనే ఇంత భారీగా ప్రకటనలకు వెచ్చించింది. ఇది విపక్ష కాంగ్రెస్, బీజేపీ కన్నా చాలా ఎక్కువ.ఇక బీఆర్ఎస్‌ను పోటాపోటీగా ఢీకొంటున్న విపక్ష కాంగ్రెస్ కూడా గులాబీ పార్టీ ప్రచారానికి ఏమాత్రం తగ్గకుండా ఖర్చు పెట్టింది. ముఖ్యంగా సోషల్ మీడియా ప్రచారానికి రూ.91 లక్షలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో ప్రకటనలకు మరో రూ.3 కోట్ల వరకు ఖర్చు చేసింది. మొత్తం 150 ప్రకటనలు రూపొందించింది. ఒక్క ఫేస్‌బుక్ కోసమే కాంగ్రెస్ రూ.92 లక్షలు కేటాయించింది. గూగుల్ ప్రకటలకు కూడా రూ.8 కోట్లు వెచ్చించింది. అయితే ఇదంతా 90 రోజులకు చేసిన ఖర్చు.ఇక తెలంగాణలో బీజేపీ కూడా సోషల్ మీడియా ప్రకటనకు ఖర్చు చేసింది. కానీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో పోలిస్తే అది చేసిన ఖర్చు చాలా తక్కువే. సోషల్ మీడియా ప్రకటల కోసం బీజేపీ 90 లక్షల రూపాయల వరకు వెచ్చించింది. ఇక ప్రింట్, ఎలక్ట్రానిక్, గూగుల్ ఆయడ్స్ కోసం కూడా భారీగానే ఖర్చు చేసింది. ఇందుకు సుమారుగా రూ.4 కోట్ల వరకు వెచ్చించినట్లు తెలుస్తోంది.

## బీజేపీ ని ఓడించగలిగిన వారికే ఓట్లేయండి: సీపీఎం జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్



ఇబ్రహింపట్నం నవంబర్ తేదీ 28 ప్రజాపాలన ప్రతినిధి నేడు జరుగనున్న తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో సీపీఎం పార్టీగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభ్యర్థిగా పగడాల యాదయ్య గారు బరిలో ఉన్నారు. నిత్యం ప్రజల పక్షాన కష్టజీవుల పక్షాన పోరాడే సీపీఎం అభ్యర్థి పగడాల యాదయ్య కి ఓట్లేసి ఆదరించాల్సిందిగా కోరుతున్నాము. మిగిలిన 7 నియోజకవర్గాల్లో కొన్ని చోట్ల బీజేపీ ముందుకువచ్చే అవకాశం ఉన్నచోట్ల, త్రిముఖ పోటీలు జరిగే చోట్ల బీజేపీనీ ఓడించే అభ్యర్థులకు ఓట్లేసి బీజేపీని నిలువరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్ట్) రంగారెడ్డి జిల్లా కమిటి జిల్లా ఓటర్లను కోరుతుంది. బీ ఆర్ ఎస్ అయినా కాంగ్రెస్ అయినా ప్రజావ్యతిరేక విధానాలే అవలంబిస్తాయి. అయినా బిజెపి ని ఓడించగలిగే స్థితిలో ఎవ్వరున్న వారికే మద్దతువ్వాల్సిందిగా కోరుతున్నాము.

# బర్రెలక్క... ఓటు ఎవరికి చేటు...?



మహబూబ్ నగర్, నవంబర్ 29,:బర్రెలక్క.. అలియాస్ శిరీష. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆసక్తిరేపుతున్న పేరు. నిరుద్యోగ సమస్యే ప్రధాన అజెండాగా అధికార బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ప్రచారం మొదలుపెట్టిన బర్రెలక్క.. ఇప్పుడు విపక్ష కాంగ్రెస్‌కు కంటిమీద కునుకులేకుండా చేస్తోందన్న వాదన వినిపిస్తోంది. కొల్లాపూర్ నుంచి బరిలో దిగిన బర్రెలక్క.. ఇప్పుడు అధికార పార్టీకి అడ్వాంటేజీగా మారే పరిస్థితులు కన్పిస్తున్నాయి. దీంతో బర్రెలక్క పేరు వింటేనే కాంగ్రెస్ నేతలు కంగారెత్తిపోతున్నారట? బర్రెలక్క.. బర్రెలక్క.. బర్రెలక్క.. ప్రస్తుతం సోషల్ మీడియాలో హోరెత్తిస్తున్న పేరు. అసెంబ్లీ ఎన్నికల్లో పెను సంచలనంగా మారిన పేరు. కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న శిరీష అలియాస్ బర్రెలక్క రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నిరుద్యోగ సమస్యపై చిన్నవీడియో తీసి.. అది బాగా వైరల్ కావడంతో ఫేమస్ అయిన బర్రెలక్క కొల్లాపూర్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడంతో మరింత ఫేమస్ అయ్యారు. ఇక ఆమెను.. ఆమె కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారనే ప్రచారం.. హైకోర్టు జోక్యంతో భద్రత కల్పించడంతో ఇంకాఇంకా ఫేమస్ అయిపోయారు బర్రెలక్క. అంతేకాదు ఆమెకు ఎన్నికల ఖర్చు కోసం జనమే విరివిగా విరాళాలివ్వడంతో పాటు సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ కంచె ఐలయ్య వంటి ప్రముఖులతోపాటు న్యాయవాదులు, విద్యార్థులు, నిరుద్యోగులు ప్రచారానికి స్వచ్ఛందంగా రావడంతో ఈ ఎన్నికల్లో పొలిటికల్ స్టార్‌గా మారిపోయారు బర్రెలక్క.తన వీడియో వైరల్ అయిన తర్వాత, ఎన్నికల్లో పోటీ చేస్తానని బర్రెలక్క సోషల్ మీడియాలో ప్రచారం చేసినంతవరకు ఆమెపై ఎవరికీ ఎలాంటి అంచనాలు లేవు. కానీ, నామినేషన్ల ఉపసంహరణ, ఆ తర్వాత జరిగిన దాడి ఎపిసోడ్‌తో మొత్తం సీన్ మారిపోయింది. ప్రధాన పోటీదారులైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులతో సమానంగా క్రేజ్ తెచ్చుకుంది. దీంతో ఇప్పుడు ఆమె చీల్చబోయే ఓట్లు గెలుపు గుర్రాల జాతకాలను తారుమారు చేసే అవకాశం ఉండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులకు ముచ్చెమటలు పడుతున్నాయి. బర్రెలక్క గెలుస్తుందా? లేదా? గెలిచే వారి జాతకం తలకిందులు చేస్తుందా.. అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చగా మారిపోయింది. బర్రెలక్క పోటీ చేస్తున్న కొల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. 1952లో కొల్లాపూర్ నియోజకవర్గం ఏర్పడితే ఇప్పటివరకు 15 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇందులో ఏకంగా తొమ్మిది సార్లు కాంగ్రెస్ పార్టీయే జయకేతనం ఎగురవేసింది. అధికార బీఆర్ఎస్ రెండు సార్లు, ఇండిపెండెంట్లు మూడుసార్లు, తెలుగుదేశం పార్టీ ఒకసారి గెలిచింది. 2012 ఉప ఎన్నికల్లోనూ 2014 సాధారణ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన హర్షవర్ధన్‌రెడ్డిని పార్టీలో చేర్చుకుని ఈ ఎన్నికల్లో నిలిపింది.ఇక ఈసారి కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న సీనియర్ నేత జూపల్లి కృష్ణారావు 1999 నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వస్తున్నారు. 2018లో తొలిసారిగా ఓడిపోయిన జూపల్లి.. ఈ ఎన్నికల ముందే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. కొల్లాపూర్ నియోజకవర్గ చరిత్ర పరిశీలిస్తే ఇక్కడ కాంగ్రెస్‌పార్టీకి స్ట్రాంగ్ క్యాడర్‌తోపాటు, మంచి హోల్డ్ ఉన్న విషయం తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో ఈ ఎన్నికల్లో గెలుస్తామని గట్టి నమ్మకం పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి.. బర్రెలక్క కంటిమీద కునుకులేకుండా చేస్తున్నారు. నియోజకవర్గంలో గట్టి క్యాడర్‌తోపాటు ప్రభుత్వ వ్యతిరేక ఓటుతో ఈజీగా గెలుస్తామని అంచనా వేసిన కాంగ్రెస్ పార్టీకి బర్రెలక్క రూపంలో గట్టి సవాల్ ఎదురవుతోంది. నిరుద్యోగ సమస్యలపై పోరాటం.. ప్రభుత్వాధినేతలకు నిరసన తెలియజేయాలనే ఉద్దేశంతో బర్రెలక్క పోటీకి దిగితే అధికార పార్టీకి నష్టం జరుగుతుందని అంతా ఊహించారు. కానీ, నాటకీయ పరిణామాలతో బర్రెలక్కకు విస్తృత ప్రచారం లభించడంతోపాటు నిరుద్యోగులు, విద్యార్థులు, మేధావులు ప్రచారంలో హోరెత్తిస్తుండటంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను బర్రెలక్క భారీగా చీల్చే అవకాశం ఉందని ఆందోళన చెందుతోంది కాంగ్రెస్.

## అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న: బాణాల శంకరాచారి



మధిర నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మెయిన్ రోడ్ లోని వినాయక గుడి వద్ద అన్నదాన దాతలు దోసపాటి ప్రభాకర్ రావు వారి కుమారుడు విజయ్, పడిగల నాగార్జున, ప్రియాంక, వెంకటరమణ వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మదిర వినాయక ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి.లిఈ సందర్భంగా వినాయక ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలో కల్లా అన్నదానం మిన్న అని అన్నదాతలను అభినందించారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజు, గృహప్రవేశం సందర్భంగా వినాయకుని గుడి వద్ద అన్నదాన కార్యక్రమంనకు ఆర్థిక సహకారం అందించవలసినదిగా కోరారు. ఈకార్యక్రమంలో దోసపాటి ప్రభాకర్ రావు, విజయ్, పడిగల నాగార్జున, ప్రియాంక, వెంకటరమణ, రవి శాస్త్రి, వలిశెట్టి శ్రీను, కోన జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# పాలేరులో శ్రీమంతుల పోటీ..

ఖమ్మం, నవంబర్ 29, :తెలంగాణ ఎన్నికలకు ఇంకా రెండు రోజులు మాత్రమే సమయం ఉంది. అయితే బిగ్ ఫైట్ అనేక చోట్ల జరుగుతున్నా ప్రతిష్టాత్మకమైన పోరు పాలేరు నియోజకవర్గంలో జరుగుతుంది. ఇక్కడ మిలియనీర్ల పోటీ పడుతుండటమే. కరెన్సీ కట్టలు కట్టలుగా బయట పడుతున్నాయి. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఇద్దరు అభ్యర్థులు శ్రీమంతులే. ఈ ఎన్నికల్లో గెలుపును వారు సీరియస్ గా తీసుకున్నారు. ఇద్దరూ పార్టీలు మారిన వాళ్లే. ఇద్దరూ ఒకే సామాజికవర్గానికి చెందిన వారే. కానీ పోటీ మాత్రం సూపర్. అక్కడ సీపీఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కూడా పోటీ చేస్తున్నారు. ఆయన ఎవరి ఓటు చీలుస్తారన్న టెన్షన్ ఇప్పుడు ఇరు పార్టీల నేతలకు పట్టుకుంది. రాష్ట్రమంతటా పాలేరు వైపు చూస్తుంది.పాలేరులో పోటీ మామూలుగా లేదు. బీఆర్ఎస్ అభ్యర్థిగా కందాల ఉపేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. ఆయన గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. తర్వాత బీఆర్ఎస్ లోకి మారారు. ఆయన తాను చేసిన అభివృద్ధి చూసి ఓటేయాలని ఓటర్లను కోరుతున్నారు. డబ్బులు ఖర్చు చేయడానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈసారి గెలిస్తే తనకు కేసీఆర్ కేబినెట్ లో స్థానం అని ప్రచారం కూడా ఆయన చేసుకుంటున్నారంటే ఆయన కాన్ఫిడెన్స్ లెవెల్స్ ఏ మేరకు ఉన్నాయో ఇట్టే అర్థం అవుతుంది. రెండోసారి తనను ఆశీర్వదించాలని కోరుతున్నారు. అయితే ఇప్పటి వరకూ ఇక్కడ బీఆర్ఎస్ ఒక్కసారి మాత్రమే గెలిచింది. అదీ 2016 ఉప ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావు గెలిచారు.పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ కు పటిష్టమైన ఓటు బ్యాంకు ఉంది. ఒకరకంగా చెప్పాలంటే కాంగ్రెస్ అడ్డాగా అని చెప్పాలి. రెడ్డి సామాజికవర్గంతో పాటు షెడ్యూలు కులాలు, తెగలు ఇక్కడ అధికంగా ఉండటంతో కాంగ్రెస్ వైపు జనం అత్యధిక సార్లు మొగ్గు చూపుతూ వస్తున్నారు. అందుకే కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన గెలుపుపై హోప్స్ పెట్టుకున్నారు. పొంగులేటి కూడా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చారు. పొంగులేటి కూడా పిచ్చి పిచ్చిగా ఖర్చు చేస్తున్నారు. ఆయనకు సింబల్ అడ్వాంటేజీగా మారనుంది.

ఖమ్మం జిల్లా కావడంతో మరింత అవకాశాలున్నాయన్న అంచనాలు వినపడుతున్నాయి. ఈ నేపథ్యంలో పొంగులేటి ఈసారి శాసనసభలో అడుగు పెట్టాలని తహతహలాడుతున్నారు. కాంగ్రెస్ అగ్రనేతల పర్యటన కూడా పొంగులేటి తనకు కలిసి వస్తుందని భావిస్తున్నారు.మరోవైపు డబ్బులతో సంబంధం లేకుండా కేవలం పార్టీ గుర్తుపైనా, వ్యక్తిగత ప్రతిష్టతోనే పోటీ చేస్తున్న తమ్మినేని వీరభద్రం కూడా ఇక్కడ తలపడుతున్నారు. ఇక్కడ వామపక్ష పార్టీలకు స్ట్రాంగ్ హోల్డ్ ఉంది. 1983,1985,1994 ఎన్నికల్లో ఇక్కడి నుంచి సీపీఎం అభ్యర్థులు ఎంపికయ్యారు. అయితే కాంగ్రెస్ తో జతకట్టాలని తొలుత భావించి సీట్ల సర్దుబాటు కాకపోవడంతో ఒంటరిగా బరిలోకి దిగింది. సీపీఐ మాత్రం కాంగ్రెస్ వెంట ఉంది. మరి సీపీఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం ఎవరి ఓట్లను చీలుస్తారన్న దానిపై వారి గెలుపు ఆధారపడి ఉంటుందన్న లెక్కలు వినిపిస్తున్నాయి. మొత్తం మీద ముగ్గురు అభ్యర్థులు రాష్ట్ర స్థాయిలో పరిచయం ఉన్న నేతలు కావడంతో ఇక్కడ పోరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. పెద్దయెత్తున బెట్టింగ్‌లు కూడా జరుగుతున్నాయి. మరి గెలుపు ఎవరదన్నది మాత్రం డిసెంబరు మూడోతేదీ వరకూ వేచి చూడాల్సిందే.ఈ మూడు పార్టీలే కాకుండా, బీఎస్పీ, జనసేనతోపాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా సోషల్ మీడియా ప్రచారం కోసం తమకు ఉన్నంతలో ఖర్చు చేశారు. దీంతో తెలంగాణ ఎన్నికల పుణ్యానా ఈసారి సోషల్ మీడియాకు భారీగా ఆదాయం మాత్రం సమకూరింది. మరి ఏ పార్టీకి లబ్ధి కలుగుతుంది. ఏ పార్టీ నష్టపోతుందో డిసెంబర్ 3న తెలుస్తుంది.

# కాంగ్రెస్ .... ఆశలు ఫలించేనా...?



హైదరాబాద్, నవంబర్ 29, :లంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఈసారి హై హోప్స్ పెట్టుకుంది. మూడు నెలల క్రితం వరకూ కొంత స్తబ్దుగా ఉన్న పార్టీ ఒక్కసారిగా ముందుకు వచ్చింది. పోటీ బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యనే కొనసాగేలా గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంది తెలంగాణ అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకూ ఆచితూచి అడుగులు వేసింది. అసంతృప్తులు అక్కడక్కడా కనిపించినా.. కీలక నేతలు బయటకు వెళ్లిపోయినా టిక్కెట్లను కొంత ఆలస్యంగానే ఖరారు చేసింది. విడతల వారీగా టిక్కెట్ల జాబితాను విడుదల చేసి జనంలోకి వెళ్లేలా ప్లాన్ చేసుకుంది. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు కూడా టిక్కెట్లు ఇస్తూ ఆర్థికంగా, సామాజికపరంగా బలమైన నేతలను గుర్తించి టిక్కెట్లను కేటాయించింది. టిక్కెట్ల కేటాయింపులో అలకలు.. అసంతృప్తులు పార్టీలో కొంత సహజమే అయినప్పటికీ అవి పెద్దగా ఈసారి ప్రభావం చూపలేదు. అధికార పార్టీపై ఉన్న అసంతృప్తిని సొమ్ము చేసుకునేందుకు అన్ని రకాలుగా ప్రయత్నించింది. వామపక్ష పార్టీలతో పొత్తులు జరిపినా ఒక్క సీపీఐతో మాత్రమే అలయన్స్ కుదుర్చుకుంది. కోదండరామ్ నేతృత్వం వహిస్తున్న తెలంగాణ జనసమితి పార్టీ మద్దతును కూడ గట్టింది. ఇందులో ఒకరకంగా విజయం సాధించినట్లే. పార్టీ నుంచి వెళ్లిపోయిన నేతలు తిరిగి రావడానికి ముఖ్యమైన నేతలు కృషి చేశారు. నేతల్లో ఐక్యత స్పష్టంగా కనిపించింది. కొట్లాటలు లేవు. గొడవలు లేవు. ఘర్షణలు లేకుండా ప్రమాదకరమైన పరిస్థితిని సులువుగా అధిగమించింది.తొలుత ఆరు గ్యారంటీలను ప్రకటించి జనంలోకి తీసుకెళ్లింది. సోనియా, రాహుల్, ప్రియాంక, మల్లికార్జున వంటి నేతల సమక్షంలో ఆరు గ్యారంటీలను విడుదల చేసింది. ఇక తర్వాత మ్యానిఫేస్టోను విడుదల చేసింది. 64 అంశాలతో రూపొందించిన మ్యానిఫేస్టో కూడా ప్రజల్లోకి బలంగా వెళ్లేలా చర్యలు తీసుకుంది. అన్ని సామాజిక వర్గాలకు అండగా ఉంటామని అభయ హస్తం పేరిట ప్రామిస్ చేశారు. అధికారంలోకి రాగానే మాట నిలబెట్టుకుంటామని, అన్ని అమలు చేస్తామని నేతలు పదే పదే చెప్పారు. ప్రధానంగా మహిళలు, యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగులను ప్రసన్నం చేసుకునేలా మ్యానిఫేస్టో రూపొందించి వాతావరణాన్ని తమకు అనుకూలంగా మలచుకుందిమరోవైపు అగ్రనేతల ప్రచారం దీనికి ప్లస్ అయింది. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు వివిధ నియోజకవర్గాల్లో రోడ్ షోలు, కార్నర్ మీటింగ్, సాధారణ వ్యక్తులతో సమావేశాలు వంటి వాటితో ప్రజలకు తాము దగ్గరగా ఉన్నామని హస్తం పార్టీ చెప్పగలగింది. రాహుల్ ప్రధానంగా ప్రియాంక, రాహుల్ పర్యటనలతో కొంత ఊపు వచ్చినట్లయింది. వీరితో పాటు మల్లికార్జున ఖర్గే కూడా కొన్ని నియోజకవర్గాల్లో పర్యటించారు. రాహుల్ గాంధీ 26, ప్రియాంక గాంధీ 25, మల్లికార్జున ఖర్గే 10 సభల్లో పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చి ప్రచారాన్ని నిర్వహించారు. చివరిగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తన వీడియో ద్వారా తెలంగాణ ప్రజలకు సందేశం విడుదల చేశారు. ఇక తీర్పు చెప్పాల్సింది ప్రజలదే.

# కొత్త నెలలు... కొత్త మార్పులు

హైదరాబాద్, నవంబర్ 29 :డిసెంబర్ నెల వచ్చేస్తోంది. ప్రతినెల ఒకటో తేదీన కొన్ని కీలక మార్పులు జరుగుతుంటాయి. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగం, ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరలలో, వివిధ రకాల నిబంధనలు మారుతుంటాయి. మరి డిసెంబర్ 1వ తేదీ నుంచి ఎలాంటి నిబంధనలు అందుబాటులోకి రానున్నాయో తెలుసుకుందాం. గ్యాస్ సిలిండర్ ధరలో మార్పు: నెల మొదటి రోజు గ్యాస్ సిలిండర్ ధర మారుతుంది. గత కొన్నేళ్లుగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరలో ఎలాంటి మార్పు ఉండకపోవచ్చు. కానీ వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరల్లో మార్పులు నిరంతరంగా కనిపిస్తున్నాయి. ఈ మార్పు నవంబర్ నెలలో రెండుసార్లు కనిపించింది. మొదటి తేదీన వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను పెంచారు. ఆ తర్వాత ధర రూ.2000కి పడిపోయింది. ఆ తర్వాత ధరలు తగ్గాయి. ఈసారి గృహ, వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలలో కొంత మార్పు ఉండవచ్చు. లైఫ్ సర్టిఫికేట్: మీరు కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి, పెన్షన్ పొందుతున్నట్లయితే ఈ విషయం తెలుసుకోవడం చాలా ముఖ్యం. మీరు లైఫ్ సర్టిఫికేట్‌ను సమర్పించేందుకు నవంబర్ 30తో గడువు ముగియనుంది. ఈ నెలాఖరులోపు మీ జీవిత ధృవీకరణ పత్రాన్ని ఖచ్చితంగా సమర్పించండి. మీరు దీన్ని చేయకపోతే, తదుపరి పెన్షన్ రావడం ఆగిపోవచ్చు. కొత్త సిమ్ కార్డు జారీపై కొత్త రూల్స్ డిసెంబర్ 1 నుంచి టెలికాం రంగంలో కొత్త నిబంధనలు అందుబాటులోకి రానున్నాయి. మోసాలను అరికట్టేందుకు కేంద్రం ఈ కొత్త రూల్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తోంది. కేవైసీ లేకుండా ఏ దుకాణదారుడు సిమ్ కార్డులను విక్రయించలేడు. అంతేకాకుండా పెద్ద ఎత్తున సిమ్ కార్డులను తీసుకునేందుకు అవకాశం లేదు. నకిలీ సిమ్ కార్డుల వల్ల జరిగే మోసాలను అరికట్టేందుకు వీలుగా డిపార్ట్‌మెంట్ ఈ విధంగా చేసింది. ఎవరైనా ఈ నిబంధనను పాటించకుంటే రూ.10 లక్షల జరిమానాతో పాటు జైలుశిక్ష కూడా పడే అవకాశం ఉంది. బంగారం కొనుగోలు దారులూ క్యూ కట్టండి హెచ్డీఎఫ్సీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌లో మార్పులు ప్రస్తుతం క్రెడిట్ కార్డ్ వినియోగం బాగా పెరిగింది. అన్ని బ్యాంకులు క్రెడిట్ కార్డులపై వివిధ సౌకర్యాలు కల్పిస్తున్నాయి. మరోవైపు, దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ అయిన హెచ్డీఎఫ్సీ బ్యాంక్, దాని రిగలియా క్రెడిట్ కార్డ్‌లో అందుబాటులో ఉన్న లాంజ్ యాక్సిస్ ప్రోగ్రామ్‌లో మార్పులు చేసింది. ఈ మార్పు డిసెంబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఇప్పుడు రెగాలియా క్రెడిట్ కార్డ్ హోల్డర్‌లు ఉచిత ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ సౌకర్యం కోసం ప్రతి మూడు నెలలకు రూ. 1 లక్ష క్రెడిట్‌ని ఉపయోగించడం తప్పనిసరి. ఈ వ్యయ ప్రమాణాలను పూర్తి చేసిన తర్వాత మాత్రమే కార్డ్ హోల్డర్ ఈ సదుపాయాన్ని పొందగలుగుతారు. డిసెంబర్ 1 నుంచి బ్యాంకుకు సంబంధించిన మరో మార్పు అమలు చేయనుంది ఆర్బీఐ. బ్యాంకు రుణం తీసుకుంటే వినియోగదారునికి సంబంధించిన ఇంటి పత్రాలు గానీ ఇతర పత్రాలు గ్యారంటీగా తీసుకుంటుంది. రుణం పూర్తిగా చెల్లించిన తర్వాత ఆ పత్రాలను 30 రోజుల్లోపు బ్యాంకు తిరిగి ఇచ్చేయాలి. అలా ఇవ్వని పక్షంలో బ్యాంకులపై ఆర్బీఐ జరిమానా విధిస్తుంది. ఈ జరిమానాను నెలకు రూ.5 వేల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. పెరిగితే మాత్రం మామూలుగా ఉ ండదు ఉచిత ఆధార్ అప్‌డేట్ కోసం చివరి తేదీ: ఆధార్ కార్డు ఉచిత అప్‌డేట్ గడువును పొడిగించింది కేంద్రం. మీరు గత 10 సంవత్సరాలలో మీ ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయకుంటే,మీరు డిసెంబర్ 14 వరకు దీన్ని ఉచితంగా చేయవచ్చు. ఆధార్ సంబంధిత మోసాలను నిరోధించడానికి 10 ఏళ్ల ఆధార్ ఉన్నవారిని తాజా సమాచారంతో వివరాలను అప్డేట్ చేయాలని యూఐడీఏఐ కోరుతోంది. యూపిఐ ఐడీల డీయాక్టివేట్: నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఔఖఐఎ) గూగుల్ పే, పేటీం, ఫోన్ పే మొదలైన చెల్లింపు యాప్లను, బ్యాంకులను ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం పాటు యాక్టివ్గా లేని యూపిఐ ఐడీల నంబర్లను డీయాక్టివేట్ చేయమని కోరింది. నవంబర్ 7, 2023న యూపిఐ సభ్యులందరికీ ఎన్పిఐ సర్క్యులర్ జారీ చేసింది. కొత్త మార్గదర్శకాల ప్రకారం డిసెంబర్ 1 వరకు యూపీఐ ఐడీలను యాక్టివ్ చేసుకోవాలి. లేకుంటే డీయాక్టివేట్ అవుతాయి.

DECEMBER 2023

| Sun | Mon | Tue | Wed | Thu | Fri | Sat |
|---|---|---|---|---|---|---|
| 26 | 27 | 28 | 29 | 30 | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 31 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |

## పోలింగ్ స్టేషన్ అడ్రస్ కావాలంటే...

**ఇలా చేయండి**

హైదరాబాద్, నవంబర్ 29, :తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. నవంబర్ 30న పోలింగ్ జరగనుంది. పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని మేధావులు పిలుపునిచ్చారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పౌరులు కూడా సిద్ధమవుతున్నారు. అయితే, ఓటర్లకు ముఖ్య గమనిక. ఓటు వేసే వారు కొన్ని కీలక విషయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని విషయాల పట్ల అవగాహన ఏర్పరచుకోవాలి. లేదంటే ఇబ్బందులు తప్పవు.ముందుగా ఓటర్లు తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే.. తమ పోలింగ్ స్టేషన్ ఎక్కడ ఉంది? అనేది తెలుసుకోవడం ముఖ్యం. ఎందుకంటే.. తమకు కేటాయించిన పోలింగ్ బూత్ లోనే ఓటర్లు ఓటు వేయాల్సి ఉంటుంది. అందుకే, పోలింగ్ బూత్ ఎక్కడుంది అనేది తెలుసుకోవడం అవసరం. చేతిలో కేవలం ఓటర్ కార్డు ఉంటే సరిపోదు. ఓటర్ కార్డు ఉంది ఇక ఓటు వేసేయొచ్చు అనుకుంటే పొరపాటే అవుతుంది. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్ కార్డు మాత్రమే ఉంటే సరిపోదు. కచ్చితంగా పోలింగ్ స్టేషన్ కు వెళ్లి ఓటు వేయాల్సి ఉంటుంది. అందుకే మీ పోలింగ్ బూత్ ఏదో తెలుసుకోవాల్సిందే.

## కాంగ్రెస్ నేతలను అడ్డుకున్న పోలీసులు

హైదరాబాద్ :గాంధీ భవన్ నుంచి బిర్లా టెంపుల్ కు రిన కాంగ్రెస్ నేతలు రేవంత్ రెడ్డి, అంజన్ కుమార్ యాదవ్ ,ఇంఛార్జి ఠాక్రే, వీహెచ్ పలువురు నేతలు బుధవారం బయలుదేరారు. వారిని పోలీసులు గాందధీ భవన్ ముందు కాంగ్రెస్ నేతలను అడ్డుకున్నారు. ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున 5 మాత్రమే వెళ్లాలని అన్నారు. వీహెచ్ తో పాటు మరికొందరు నేతలను గాంధీ భవన్ లోనే నిలిపివేసారు.

# ఇక ప్రలోభాలకు తెర..

హైదరాబాద్, నవంబర్ 29, :నెల రోజుల పాటు ప్రచారంతో హోరెత్తిన వీధులు నిశబ్దంగా మారిపోయాయి. తెలంగాణ ఓటర్లు గురువారం ఓటు వేయడానికి సిద్ధమయ్యారు. నేడు పోలింగ్ జరగనుంది. 119 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుండగా.. 13 నియోజకవర్గాల్లో సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ ముగియనుంది. సిర్పూర్, బెల్లంపల్లి, చెన్నూర్, మంచిర్యాల, ఆసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలంలో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగియనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసింది. భద్రత పరంగా కూడా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. డిసెంబర్ 3న తెలంగాణ ఎన్నికల ఫలితాలు రానున్నాయి.తెలంగాణ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగింది బీజేపీ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు నడ్డా, మంత్రులు ప్రచారం చేశారు. ఇక రాష్ట్రం నుంచి బండి సంజయ్, కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నుంచి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సీనియర్ నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. రాష్ట్రం నుంచి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, తీన్మార్ మల్లన్న ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ తరఫున సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రచారం చేశారు. బీఎస్పీ తరుఫున మాయవతి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రచారం చేశారు.ఎన్నికల ప్రచారం ముగియడంతో మంగళవారం సాయంత్రం నుంచే అభ్యర్థులు ఓటర్లను ప్రలోభపెడుతున్నారు. డబ్బు, మద్యం పంపిణీ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. రిజర్వ స్థానాల్లో కాకుండా జనరల్ స్థానాల్లో భారీగా డబ్బులు ఖర్చ పెడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఓటుకు రూ.2 వేల నుంచి రూ.3 వేలు ఇస్తుండగా.. కొన్ని నియోజకవర్గాల్లో ఓటుకు రూ.5 వేల వరకు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఎన్నికల సంఘం ప్రలోభలపై దృష్టి పెట్టింది. డబ్బు, మద్యం పంపిణీ చేయకుండా చర్యలు తీసుకోనుంది. ఇప్పటికే ఫ్లైయింగ్ స్క్వాడ్లను అలర్ట్ చేశారు.ఎన్నికల షెడ్యూల్ విడుదల ముందే బీఆర్ఎస్ ప్రచారం మొదలు పెట్టింది. ఆ పార్టీ. అధినేత, సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేశారు. సీఎం కేసీఆర్ అక్టోబరు 15న అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన అనంతరం అదే రోజు హుస్నాబాద్లో జరిగిన ప్రజా ఆశీర్వాత సభలో పాల్గొన్నారు. అప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. రోజుకు రెండు, మూడు, నాలుగు చోట్ల జరిగిన ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొన్న కేసీఆర్.. మొత్తం 96 బహిరంగ సభల్లో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇక మంత్రి కేటీఆర్ 60 రోజులు ప్రచారంలో పాల్గొన్నారు. 30 పబ్లిక్ మీటింగ్లు, 70 రోడ్‌షోలు 30కి పైగా ప్రత్యేక ఇంటర్వ్యూలు, 150కి పైగా టెలి కాన్ఫరెన్స్‌లు నిర్వహించి. పార్టీ క్యాడర్లో జోష్ నింపారు.అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించింది. ఆ పార్టీ నేతలు కూడా ప్రచారంలో మరింత దూకుడుగా వ్యహరించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాష్ట్రంలో మొత్తం 10 సభల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 29 సభల్లో, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ 26 సభల్లో, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 55 సభల్లో, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 3 సభల్లో, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ 10 సభల్లో, ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేష్ భఘేల్ 4 సభల్లో పాల్గొన్నారు. తెలంగాణలో పాగా వేయడమే లక్ష్యంగా పెట్టుకున్న కమలదళం ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే ప్రచారాన్ని ముమ్మరం చేసింది. జాతీయ నాయకత్వాన్ని ప్రచారంలోకి దింపింది. కర్ణాటక ఎన్నికల్లో ఓటమి చవిచూసిన అగ్రనాయకత్వం తెలంగాణపై దృష్టి కేంద్రీకరించి వ్యూహాత్మకంగా ప్రచారం నిర్వహించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్‌షా, జేపీ నడ్డాతో పాటు కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, అనురాగ్ సింగ్ ఠాకూర్, సాధ్వీ నిరంజన్ జ్యోతి, భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులైన యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, గోవా సీఎం ప్రమోద్ సావంత్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే, అసోం సీఎం హిమంత బిశ్వశర్మ పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ తరఫున ప్రచారం నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మొత్తం ఐదు రోజులు.. 8 సభలు, ఒక రోడ్ షోలో పాల్గొన్నారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బీసీ ఆత్మగౌరవ సభ, పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన మాదిగ ఉప కులాల విశ్వరూప మహాసభ, కామారెడ్డి, మహేశ్వరం, తూప్రాన్, నిర్మల్, మహబూబాబాద్, కరీంనగర్‌లో నిర్వహించిన సకలజనుల విజయ సంకల్ప సభ, హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ నుంచి కాచిగూడ వీర్‌సావర్కర్ విగ్రహం వరకు నిర్వహించిన రోడ్‌షోలో మోదీ పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణలో 8 ఎనిమిది రోజుల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొని 17 సభలు, 7 రోడ్ షోలలో ప్రసంగించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అయిదు రోజులు, 8 సభలు, 3 రోడ్ షోలలో పాల్గొన్నారు.

## పొలిటికల్ స్ట్రాటజీలు... అంత వీజీ కాదు...

హైదరాబాద్, నవంబర్ 29,:మారిన రాజకీయ పరిస్థితులు, సామాజిక మాధ్యమాలతో ఎన్నికల ప్రచార శైలి కొత్తపుంతలు తొక్కుతోంది. ఒకప్పుడు ప్రచారం అంటే పత్రికలు, టీవీల్లో ప్రకటనలు, కరపత్రాల పంపిణీ, ఇంటింటి ప్రచారం? ఇలా ఉండేది. ఇదంతా కూడా అభ్యర్థికి అత్యంత సన్నిహితులో, పార్టీ ఇంఛార్జులో చూసుకునేవారు. క్షేత్రస్థాయిలో శ్రేణుల ద్వారా సమాచారం తెలుసుకుంటూ అందుకు తగ్గట్టుగా ప్రచార పద్ధతిని అనుసరించేవాళ్లు. కానీ? ఇప్పుడు పొలిటికల్ స్ట్రాటజీ/ కన్సల్టెన్సీ ఏజెన్సీలు వచ్చిన తర్వాత కొత్త ట్రెండ్ నడుస్తోంది. ఫీజు చెల్లిస్తే చాలు? గెలుపు వ్యూహాలు మొత్తం చూసుకుంటారు. గెలుపు కోసం అన్ని విధాల కృషి చేస్తుంటారు. గెలుపోటములు ఓటర్ల తీర్పుపై ఆధారపడి ఉంటాయి. కానీ? ఆ తీర్పును ప్రభావితం చేసేలా కూడా ట్రిక్స్ ప్లే చేస్తుంటారు. ఇప్పుడు రాజకీయాల్లో ఇదొక నయా ట్రెండ్ నడుస్తోంది.ఒకప్పుడు ఇంట్లో ఏదైనా ఫంక్షన్ ఉంటే? కూరగాయలు, వంట సామగ్రి తీసుకొచ్చి రకరకాల వంటకాలు తయారు చేసేవాళ్లం. ఉదయం ఫంక్ష ఉందంటే రాత్రంతా నిద్ర మానుకుని కూడా వంటకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకునేవాళ్లం. కానీ? ఇప్పుడు క్యాటరింగ్ సిస్టమ్ వచ్చింది. ఏయే ఐటమ్స్ కావాలి?.? ఎంతమందికి కావాలి?? చెబితేచాలు. ఇప్పుడు పొలిటికల్ స్ట్రాటజీ/ కన్సల్టెన్సీ ఏజెన్సీలు వచ్చిన తర్వాత? అభ్యర్థుల పని కూడా ఇలాగే మారింది. అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయడం? ఈ ఏజెన్సీల పని. ఇందుకోసం తెరవెనుక అనుసరించే పద్ధతులు, శైలి చూస్తే ఆశ్చర్యం కలగకమానదు. మనం రోజూ చూస్తున్న చాలా ప్రచారాలు? వాటి వెనుక జరుగుతున్న కుకింగ్ పద్ధతులు చూస్తే? అమ్మో ఇంత తతంగముందా..? అని ఆశ్చర్యం కలుగుతుంది.రోజూ సోషల్ మీడియాలో రకరకాల ట్రోలింగ్ వీడియోలు, మీమ్స్, పాజిటివ్, నెగిటివ్ క్యాంపెయినింగ్ కంటెంట్ చూస్తుంటాం. ఒక్కోసారి ఎవరో అభిమానించేవాళ్లో, విబేధించేవాళ్లో సొంతంగా చేసిన కంటెంట్ ఉండొచ్చు. కానీ.. ఓవరాల్‌గా మాత్రం కంటెంట్ అంతా కూడా ఆషామాషీగా ఎవరో చేసిన మెటీరియల్ కాదు. అదంతా ఆర్గనైజ్డ్ పద్ధతిలో వివిధ ఏజెన్సీలు రూపొందిస్తున్న క్రియేటివ్ కంటెంట్.హైదరాబాద్‌లో ప్రశాంత్ కిశోర్ ఐపాక్, సునీల్ కనుగోలు టీమ్ వంటి ప్రధాన ఏజెన్సీలతో పాటు సుమారు 50 సంస్థలు నడుస్తున్నాయి. విభాగాల వారీగా ఉద్యోగుల్ని శాశ్వత/ తాత్కాలిక పద్ధతుల్లో నియమించుకుంటాయి. క్లయింట్స్‌కు కావాల్సిన సేవలు అందిస్తుంటాయి. ఉదాహరణకు క్షేత్రస్థాయిలో దశలవారీగా సర్వేలు చేస్తుంటారు. అక్కడి పరిస్థితులు, క్లయింట్ అనుకూల, ప్రతికూల పరిస్థితుల్ని తెలుసుకుంటారు. అందుకు తగ్గట్టుగా వ్యూహాలు రచిస్తారు. సమస్య ఏంటి? అధిగమించడం ఎలా అనే ప్రధానమైన విధిగా ఏజెన్సీలు నడుస్తుంటాయి.

## 1952లో లక్ష... ఇప్పుడు 40 లక్షలు

**పదింతలైన అసలు ఖర్చు**



హైదరాబాద్, నవంబర్ 29, :స్వతంత్ర భారత దేశంలో 1952లో జరిగిన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల వ్యవయ పరిమితి కేవలం రూ.లక్షగా ఎన్నికల సంఘం నిర్ణయించింది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఎన్నికలను అత్యంత ప్రభావితం చేసే అంశం డబ్బు. ఇది ఎవరూ కాదనలేరు. ఈ నేపథ్యంలోనే డబ్బు విచ్చలవిడిగా అభ్యర్థులు ఖర్చు పెట్టకుండా ఎన్నికల సంఘం పలు నియమ నిబంధనలను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల నియమావళి ప్రకారం బరిలో నిలిచిన అభ్యర్థులు నిబంధనలు అనుసరించి వ్యయపరిమితి గరిష్టంగా రూ. 40 లక్షలుగా నిర్ణయించారు. అయితే ఈ వ్యయ పరిమితి తొలినాళ్లలో రూ. లక్ష మాత్రమే ఉండగా ఇంతింతై వటుడింతై అన్నట్లు ఇప్పుడు రూ.40 క్షలకు చేరింది.స్వతంత్ర భారత దేశంలో 1952లో జరిగిన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల వ్యవయ పరిమితి కేవలం రూ.లక్షగా ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ మొత్తంలోనే అభ్యర్థులు ఖర్చు చేసేవారు. నేటి తరహాలో ఇంత ఖర్చు, డబ్బుల పంపిణీ కూడా ఉండేది కాదు. దీంతో అప్పుడు రూ.లక్ష భారీగా అనిపించింది. తర్వాత 1962 నాటికి వ్యయ పరిమితి రూ.3లక్షలకు, 1971 ఎన్నికల్లో రూ.4 లక్షలకు, 1975 నాటికి రూ.5 లక్షలు చేరింది. 1984లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా రూ.10 లక్షలకు చేరగా, 1991 నాటికి రూ.12 లక్షలకు పెంచారు. ఆతర్వాత 1999లో రూ.15 లక్షల 2004 నాటికి రూ.17 లక్షలు, 2009లో రూ.26 లక్షలు, 2014లో రూ.28 లక్షల వ్యయపరిమితిని నిర్ణయించారు. 2018లో రూ.35 లక్షలు ఉండగా, ఇది ప్రస్తుత ఎన్నికల్లో రూ.40 లక్షలకు చేరుకుంది. ఎఇక వాస్తవ పరిస్థితి చూస్తే గడిచిన మూడు ఎన్నికల పరంగా చూస్తే ఎన్నికల సంఘం విధించిన వ్యయ పరిమితికంటే.. అభ్యర్థులు పది రెట్లు ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణ ఎన్నికల్లో ఉన్నంత డబ్బు ప్రవాహం దేశంలోని ఏ రాష్ట్ర ఎన్నికల్లో లేదని ఈసీ కూడా గుర్తించింది. ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను చూస్తే తెలంగాణలోనే 500 కోట్ల రూపాయలు పట్టుపడడం ఇందుకు నిదర్శనం. కనీసం రూ.50 కోట్లు ఖర్చు చేయనిదే ఎన్నికల్లో గెలవలేని పరిస్థితి. ప్రనస్తుతం కొన్ని నియోజకవర్గాల్లో రూ.100 కోట్లకు చేరినా ఆశ్చర్యపోనవసరం లేదు.

## జిలుగుమాడులో డబ్బు రాజకీయాలకు స్వస్తి.. నూతన రాజకీయ విధానాలకు నాంది



మధుర నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు ఒకటో వార్డు నందు డబ్బు రాజకీయాలకు స్వస్తి పలికి నూతన రాజకీయ విధానాలకు నాంది పలుకుతున్నట్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంచలన నిర్ణయం తీసుకున్నారు ఈ సందర్భంగా పార్టీ నాయకత్వం అంతా ఒకే తాటిపై వచ్చి అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ మధిర నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్ రాజును గెలిపించడమే ఈ సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశం అని అన్నారు ఇప్పటికే మూడుసార్లు కపట రాజకీయాలతో డబ్బు మదంతో ప్రత్యర్థి గెలుస్తున్నాడని వారు ఆరోపించారు అయినా ప్రతి ఎన్నికలోను లింగాల కమల్ రాజ్ ప్రజా బలంతో అభ్యర్థికి గట్టి పోటీ ఇస్తున్నాడే తప్ప వెనకడుగు వేయలేదు అన్నారు రేపు జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో డబ్బు రాజకీయాలకు దూరంగా తమంత నిస్వార్థంగా ప్రజల మధ్యన ఉండే ప్రజా నాయకుడిని గెలిపించు కోవడం కోసం ప్రత్యర్థులు వేసే ఎత్తులు పై ఎత్తులు మరియు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా రాజకీయ విలువలు దిగజారకుండా రాజ్యాంగబద్ధంగా మధిర నియోజకవర్గానికి పట్టిన చీడపీడను తరిమికొట్టేందుకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని బతికించేందుకు తామంతా లింగాల కమల్ రాజ్ కి సంపూర్ణ మద్దతు ప్రకటించి కారు గుర్తుపై ఓటు వేసి సర్వ శక్తులు పోగుచేసి పోరాడి ఆయనను కచ్చితంగా అసెంబ్లీకి పంపిస్తామని మా నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ను మూడోసారి ముఖ్య మంత్రిగా గెలిపించుకుంటామని ఘంటాపదంగా వారు తెలియజేశారు.


# అమ్మా నాన్న ఓ తమిళ అమ్మాయి సీక్వెల్..



మాస్ మహారాజ్ రవితేజ నటించిన సూపర్ హిట్ మూవీ అమ్మ నాన్న ఓ తమిళ అమ్మాయి పూరీ జగన్నాథ్ డైరెక్షన్ లో తెరకెక్కిన విషయం తెలిసిందే. 2003లో వచ్చిన ఈ సినిమా యూత్ ఆడియన్స్ ని మెప్పించింది. బాక్సింగ్ నేపథ్యంతో పాటుగా మదర్ సెంటిమెంట్ బాగా వర్క్ అవుట్ అయ్యింది. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ ప్లానింగ్ లో ఉన్నారట మేకర్స్. అదేంటి పూరీ ఇస్మార్ట్ డబుల్ తో.. రవితేజ తన నెక్స్ట్ సినిమాతో బిజీగా ఉన్నారు కదా అసలు అమ్మా నాన్న ఓ తమిళ అమ్మాయి సీక్వెల్ డిస్కషన్స్ లో కూడా లేదు కదా అనుకోవచ్చు. అమ్మ నాన్న ఓ తమిళ అమ్మాయి సీక్వెల్ ఉంటుంది. కానీ అది తెలుగులో కాదు తమిళంలో అని తెలుస్తుంది. పూరీ తీసిన అమ్మ నాన్న ఓ తమిళ అమ్మాయి సినిమా తమిళ్ లో ఎం కుమరన్ సన్నాఫ్ మహాలక్ష్మి గా రీమేక్ చేశారు. జయం రవి, ఆసిన్ హీరో హీరోయిన్స్ గా నటించిన ఈ సినిమాను మోహన్ రాజా డైరెక్ట్ చేశారు. రీమేక్ స్పెషలిస్ట్ అయిన మోహన్ రాజా తీసిన ఎం కుమరన్ సన్నాఫ్ మహాలక్ష్మి కూడా సూపర్ హిట్ అయ్యింది. తెలుగులో జయసుధ చేసిన మదర్ రోల్ తమిళంలో నదియా చేశారు. ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ నదియా చేసిన సినిమా అది. ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్ ప్లానింగ్ లో ఉన్నారు మోహన్ రాజా. లాస్ట్ ఇయర్ చిరంజీవితో గాడ్ ఫాదర్ సినిమా చేసిన మోహన్ రాజా నాగార్జున, అఖిల్ తో కలిసి ఒక భారీ మల్టీస్టారర్ ప్లాన్ చేశారు. ఏమైందో ఏమో కానీ ఆ సినిమా సెట్స్ మీదకు వెళ్లలేదు. ఆ తర్వాత మోహన్ రాజా ఎం కుమరన్ సన్నాఫ్ మహాలక్ష్మి సీక్వెల్ ప్లాన్ చేశారు. సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తి కాగా త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్తుందని తెలుస్తుంది.

జయం రవి హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో హీరోయిన్ ఎవరన్నది తెలియాల్సి ఉంది. జయం రవి మోహన్ రాజా ఈ కాంబినేషన్ లో ఎన్నో సూపర్ హిట్ సినిమాలు వచ్చాయి. అన్న డైరెక్టర్ తమ్ముడు హీరోగా పర్ఫెక్ట్ సింక్ తో సినిమాలు చేస్తారు. ఆడియన్స్ కూడా ఈ కాంబో సినిమా అనగానే భారీ అంచనాలతో ఉంటారు. మరి ఎం కుమరన్ సన్నాఫ్ మహాలక్ష్మి 2 ఎలా ఉంటుందో చూడాలి.

# ప్రభాస్ "స్పిరిట్" రిలీజ్ టైం లాక్.!




పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ఇప్పుడు నటించిన అవైటెడ్ బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్" కోసం అంతా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ భారీ చిత్రం రిలీజ్ కి సమయం దగ్గర పడుతుండగా ఫ్యాన్స్ కి కూడా కావాల్సినంత హైప్ ని మేకర్స్ అందిస్తున్నారు. అయితే ఈ సినిమా తర్వాత ప్రభాస్ లైనప్ లో సెన్సేషనల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తో ఉన్న "స్పిరిట్" పై కూడా సాలిడ్ హైప్ నెలకొనగా ఈ చిత్రంపై పలు ఆసక్తికర వార్తలు బయటకి వచ్చాయి. మరి వాటిలో ఆల్రెడీ దర్శకుడు సందీప్ ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సెప్టెంబర్ నుంచి స్టార్ట్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేసాడు. ఇక దీనితో పాటుగా ఇప్పుడు అదనంగా మరింత సాలిడ్ ఇన్ఫో బయటకి వచ్చింది. దీనితో ఈ సినిమాని తాము 2025 క్రిస్మస్ రేస్ లో లేదా 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి ఈ అవైటెడ్ ప్రాజెక్ట్ కోసం అయితే అప్పటివరకు ఆగక తప్పదు.

# "హను మాన్" లో అలాంటి సీన్స్ ఏవి ఉండవ్.!




టాలీవుడ్ నుంచి రాబోతున్న పలు భారీ చిత్రాల్లో సంక్రాంతి రేస్ కి సిద్ధంగా చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో తేజ సజ్జ హీరోగా అమృత అయ్యర్ హీరోయిన్ గా టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ ప్రశాంత్ వర్మ తెరకెక్కిస్తున్న మాసివ్ విజువల్ అండ్ యాక్షన్ డ్రామా "హను మాన్". మరి మన టాలీవుడ్ నుంచి రాబోతున్న మొదటి సూపర్ హీరో సినిమా కావడం పైగా ఫస్ట్ టీజర్ తర్వాత అంచనాలు ఏ లెవెల్ కి వెళ్ళాయో కూడా అందరికీ తెలిసిందే. అయితే ఈ సినిమాపై ప్రశాంత్ మాట్లాడుతూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసాడు. ఈ సినిమా సంక్రాంతికి తగ్గ ఒక ప్రాపర్ సినిమా అని అలాగే ఈ చిత్రంలో పొగాకు కానీ మద్యంకి సంబంధించి ఒక్క సీన్ కూడా ఉండదు అని ఇదొక క్లీన్ చిత్రమని తెలిపాడు. మరి చిత్రానికి అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తుండగా ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ వారు నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఈ చిత్రం జనవరి 12న గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది.

# యానిమల్ టోటల్ బడ్జెట్ ఎంతంటే?



సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రణబీర్ కపూర్ హీరోగా తెరకెక్కి ప్రేక్షకుల ముందుకి రాబోతున్న చిత్రం యానిమల్. డిసెంబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ఐదు భాషలలో రిలీజ్ అవుతోంది. ఇదిలా ఉంటే భారీ బడ్జెట్ తో టి-సిరీస్, భ్రమరాంబిక పిక్చర్స్ సంయుక్తంగా యానిమల్ సినిమాని నిర్మించాయి. అర్జున్ రెడ్డి హిందీ రీమేక్ కూడా టి-సిరీస్ చేయడం విశేషం. ఆ సినిమా భూషణ్ కుమార్ కి భారీ లాభాలు తీసుకొచ్చింది. దీంతో మరో మూడు సినిమాలు సందీప్ రెడ్డి దర్శకత్వంలో చేయడానికి భూషణ్ కుమార్ ఒప్పందం చేసుకున్నారు. వాటిలో భాగంగానే యానిమల్ ఇప్పుడు వస్తోంది. ఈ సినిమాకి ఏకంగా 200 కోట్లు ఖర్చు పెట్టారంట. నిర్మాతలలో ఒకరైనా సందీప్ రెడ్డి సోదరుడు ప్రణయ్ రెడ్డి ఈ విషయాన్ని ఇంటర్వ్యూలలో వెల్లడించాడు. స్టార్ సందీప్ రెడ్డిపై నమ్మకంతో ఇంత బడ్జెట్ పెట్టి సినిమా చేసినందుకు భూషణ్ కుమార్ కి ప్రణయ్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటికే ఈ సినిమా డిజిటల్ రైట్స్ ద్వారా సగానికి పైగా పెట్టుబడి రికవరీ అయిపోయిందంట. థియాట్రికల్ బిజినెస్ కూడా స్ట్రాంగ్ గా జరగడంతో భూషణ్ కుమార్ టేబుల్ ప్రాఫిట్ తోనే యానిమల్ రిలీజ్ చేస్తున్నారు. ట్రైలర్ తర్వాత మూవీపైన ఎక్స్ పెక్టేషన్స్ అమాంతం పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఓవర్సీస్ తో పాటు నార్త్ ఇండియాలో మల్టీప్లెక్స్ చైన్ లో అడ్వాన్స్ బుకింగ్స్ భారీ గా జరుగుతున్నాయి. ఇదే జోరు కొనసాగితే మొదటి రోజు వంద కోట్లకి పైగా గ్రాస్ కలెక్ట్ చేసే అవకాశం ఉందని ట్రేడ్ పండితులు చెబుతున్నారు. అదే జరిగితే రణబీర్ కపూర్ ఏకంగా ప్రభాస్, షారుఖ్ సరసన చేరుతాడు. తెలుగులో కూడా ఈ సినిమాకి సాలిడ్ ఓపెనింగ్స్ వస్తాయని అంచనా వేస్తున్నారు. అర్జున్ రెడ్డి తర్వాత సందీప్ రెడ్డి నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఎక్స్ పెక్టేషన్స్ పీక్ లో ఉన్నాయి. మూవీలో హీరోయిన్ గా రష్మిక మందన నటించడం కూడా అదనపు ఆకర్షణగా ఉంది. మరి ఇన్ని ఎక్స్ పెక్టేషన్స్ మధ్య వస్తోన్న యానిమల్ ఎలాంటి రిజల్ట్ అందుకుంటుంది అనేది వేచి చూడాలి.

# ఈ ప్లానింగ్ కరెక్ట్ కాదు చరణ్ అన్న



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఆర్ఆర్ఆర్ తర్వాత ఇప్పటి వరకు ఆచార్య మూవీతోనే ప్రేక్షకుల ముందుకి వచ్చారు. ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. అయితే ఆర్ఆర్ఆర్ అయిపోయిన తర్వాత కచ్చితంగా ప్రతి ఏడాది ఒకటి, రెండు సినిమాలు ఉండేలా చూసుకుంటానని చెప్పారు. కాని ఈ ఏడాదిలో రామ్ చరణ్ నుంచి ఒక్క సినిమా కూడా రాలేదు. ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ గేమ్ చేంజర్ మూవీ చేస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. గత ఏడాది ప్రారంభమైన శంకర్ చాలా నెమ్మదిగా ఈ సినిమా చేస్తున్నారు. షెడ్యూల్ షెడ్యూల్ కి చాలా గ్యాప్ వచ్చేస్తోంది. ఈ టైంలో వేరే మూవీ చేయడానికి స్కోప్ ఉన్న కూడా చరణ్ పట్టాలు ఎక్కించే ప్రయత్నం చేయలేదు. బుచ్చిబాబు దర్శకత్వంలో ఆర్సి 16కి చరణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే ఆ సినిమాలో రామ్ చరణ్ లుక్, ఆహార్యం కంప్లీట్ డిఫరెంట్ గా ఉండాలి. వింటేజ్ స్టైల్ లో గ్రామీణ నేపథ్యంలో స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో కథ ఉంటుంది కాబట్టి దానికి తగ్గట్లుగానే రూపం ఉండాలి. గేమ్ చేంజర్ చేస్తూ అది చేయడం కష్టం అవుతుంది. అందుకే గ్యాప్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే బుచ్చిబాబు సినిమాని కాస్త వెనక్కి తీసుకెళ్ళి ఇంకేదైన ప్రాజెక్ట్ చేసి ఉంటే బాగుండేది అనే టాక్ వినిపిస్తోంది. చరణ్ మాత్రం ప్రాజెక్ట్స్ విషయం ఎలాంటి తొందర పడకుండా స్లో ఫేజ్ లోనే వెళుతున్నారు. కాని మెగా అభిమానులు మాత్రం ఏడాదికి కనీసం రెండు సినిమాలు అయిన వస్తే బాగుంటుంది అని ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. గేమ్ చేంజర్ రిలీజ్ తర్వాత అయిన చరణ్ తన సినిమాల ప్లానింగ్ విషయంలో మార్పులు చేసుకుంటారా లేదంటే అలాగే వెళ్తారా అనేది ఇప్పుడు చూడాలి. ఏదేమైనా కూడా ఫ్యాన్స్ ఈ ప్లానింగ్ కరెక్ట్ గా లేదన్నా అంటూ సోషల్ మీడియాలో ఆవేదన చెందుతున్నారు. ఇక బుచ్చిబాబు దర్శకత్వంలో సినిమా మాత్రం వచ్చే ఏడాది సెట్స్ పైకి వెళ్ళే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రీప్రొడక్షన్ వర్క్ స్టార్ట్ అయ్యింది. త్వరలో దీనిపై ఒక క్లారిటీ రావొచ్చు.



# "గుంటూరు కారం" ఈ అప్డేట్ కోసం అంతా వెయిటింగ్.!

మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా యంగ్ హీరోయిన్స్ మీనాక్షి చౌదరి మరియు శ్రీలీల లు హీరోయిన్స్ గా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న మాస్ మసాలా ఎంటర్టైనర్ చిత్రం "గుంటూరు కారం". భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రంలో మహేష్ చాలా కాలం తర్వాత ఒక ఫుల్ లెంగ్త్ మాస్ రోల్ లో కనిపిస్తున్నాడు. దీనితో ఫ్యాన్స్ అంతా ఎంతో హైప్ తో ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. ఇక సినిమా నుంచి ఆల్రెడీ వచ్చిన ఫస్ట్ సాంగ్ కూడా సూపర్ హిట్ అయ్యింది. మరి ఇప్పుడు అంతా సినిమా నెక్స్ట్ సాంగ్ ఎప్పుడు అని ఎదురు చూస్తున్నారు. ఆల్రెడీ యంగ్ అండ్ డైనమిక్ ప్రొడ్యూసర్ సెకండ్ సింగిల్ ని కన్ఫర్మ్ చేశారు కానీ ఈ రెండో వారంలో ఇంకా మెకాన్ నుంచి ఎలాంటి మూమెంట్ లేకపోవడం ఇంకా సినిమా రిలీజ్ సమయం కూడా దగ్గరకి వస్తుండడంతో అప్డేట్స్ విషయంలో ఫ్యాన్స్ తొందరపడుతున్నారు. మరి ఈ సాంగ్ పై అప్డేట్ ఈ వీక్ లో ఎప్పుడైనా వస్తుందేమో చూడాలి.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989